# కర్నూలు | నంద్యాల వార్త

1 డిసెంబరు 2022 గురువారం పేజీలు 4


## స్వామివార్ల సేవలో పీఠాధిపతి



**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్30, ప్రభాతవార్త :** వీరశైవ పంచాచార్య మహపీఠాలలో ఒకటైన శ్రీశైల పీఠాధిపతి జగద్గురు శ్రీశ్రీశ్రీ చెన్నసిద్ధ రామ పండితారాధ్య శివాచార్య మహస్వామి వారు బుదువారంనాడు స్వామిఅమ్మవార్లను సేవించారు. కర్ణాటక నుండి శ్రీశైలానికి పాద యాత్రతో విచ్చేసిన పీఠాధిపతికి ఉధయం దేవస్థానం టోల్‌గేట్ వద్ద ధర్మకర్తల మండలి ఆధ్క్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, కార్యనిర్వ హణాదికారి ఎస్.లవన్న, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకస్వాములు, వేదపండింతులు పలు విబాగాల అదికారులు ఆహ్వానం పలికారు. ఆలయం వద్దకు చేరుకున్న పీఠాధిపతికి స ంప్రదాయాన్ని అనుసరించి రాజగోపురం వద్ద పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తరువాత పీఠాధిపతి శ్రీస్వామివారికి స ంప్రదాయబద్దంగా అభిషేకాన్ని జరిపించుకున్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. తరువాత అమ్మవారి ఆలయము ప్రాంగణంలోని ఆశీర్వాచన మండపంలో కార్యనిర్వ హణాదికారి ఎస్.లవన్న, వేదపండింతులు పీఠాధిపతికి దేవస్థానం తరుపున వస్త్ర సమర్పణ చేసారు. ఈ సందర్బంగా పీఠాధిపతి భక్తులందరిని ఆశీర్వదించారు.

## నాటుసారా తయారీకి.. స్వస్థి చెప్పండి

**- చిరువ్యాపారుల అభివృద్ధికి అర్థికసాయం : జిల్లా కలెక్టర్, ఎస్పీ**

**నంద్యాల, నవంబరు 30, ప్రభాతవార్త:** అక్రమ నాటుసారా తయారీకి స్వస్థి చెప్పి మంచిమార్గంలో పయనించి ప్రభుత ్వం అందిసు ్తన్న సహాయన్ని అందుకొని సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో నాటుసారా తయారీ నిర్మూలన పరివర్తన ప్రత్యామ్నాయ జీవనోపాధికి చిన్న పరిశ్రమల ఏర్పాటుకు చిరువ్యాపారులకు రుణాలు పంపిణీ కార్యక్రమం జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అధ్యక్షతన పజంపిణి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర ్బంగా కలెక్టరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి నాటుసారా తయారీ, విక్రయాలు జరపడం నియంత్రించాలని ఇచ్చిన అదేశాల మేరకు తయారీదారుల్లో పరివర్తన తీసుకువచ్చి జీవనోపాధి సదుపాయాన్ని కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో 19 మండలాల్లో 200 మంది నాటుసారా తయారీ వ్యక్తులను గుర్తించి డిఆర్‌డిఎ, ఐకెపి సంస్థ ద్వారా మొదటి విడతో 23 మందికి రూ.13 లక్షలు వడ్డీలేని రుణాలు పంపిణి చేస్తున్నామని పేర్కొన్నారు. నాటుసారా తయారీ మానుకొని జనజీవన స్రవంతిలోకి రావాలని కోరారు. మీ కుటుంబ అదాయం కోసం వేలకుటుంబాలను బలిచేయడం బావ్యం కాదని తయారు మానుకొని ఎంచుకున్న ఉపాధిలో రాణించి జీవితాలు సుఖమయం చేసుకోవాలని వారు కోరారు. ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని పిల్లలను బాగా చదివించాలని వారుకోరారు. అనంతరం లబ్దిదారులకు వ్యక్తిగత రుణాల చెక్కులను పంపిణి చేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమణ, డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టరు శ్రీదర్‌రెడ్డి, ఐటిడిఎ ప్రాజెక్టు డైరెక్టరు మురళీ తదితరులు పాల్గొన్నారు.



- పీడీ యాక్ట్ అరెస్టులలో లీకులు
- ఎరుకలి సత్యంకు ముందస్తు సమాచారం
- పీడీ యాక్ట్ మేరకు అరెస్ట్ చేయడంలో పోలీసుల వైఫల్యం

**కర్నూలు జిల్లాలో రౌడీషీటర్లకు సమాచారం అందించే బ్రోకర్లు చాలామంది ఉన్నారు. మరి రౌడీషీటర్లు సదరు బ్రోకర్లకు ఏమి ఇచ్చి సంతృప్తి పరుస్తున్నారనే విషయం అర్థం కావడం లేదు. నెల మామూళ్లు ఇస్తున్నారా లేక భారీ బహుమతులు ఇస్తున్నారా అదీ కాక వాళ్ళు చేసే దందాలో వాటా ఇస్తున్నారా.. ? అర్థం కావడం లేదు. రౌడీషీటర్లకు సహకరిస్తే ఉద్యోగాలు పోతాయి అని తెలిసినా కూడా కొందరు బరితెగించి సమాచారం ఇస్తున్నట్లు చర్చ జరుగుతుంది. ఈ విషయం మంగళవారం స్పష్టమైనది. జిల్లా కలెక్టర్ పీడి యాక్ట్ మేరకు రౌడీషీటర్‌లను అరెస్టు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ నివేదిక మేరకు కలెక్టర్ సదరు ఆదేశాలు ఇచ్చారు. అయితే కలెక్టర్ ఎస్పీల మధ్య గోప్యంగా ఉన్న సమాచారం రౌడీలకు తెలిసిపోయింది. ఒక రౌడీషీటర్ పరారైపోయాడు... మరో రౌడీషీటర్ నిద్ర మాత్రలు మింగాడు... ఇంకో రౌడీషీటర్ అతి తెలివిగా పాయిజన్ తాగాడు... ఈ మూడు సంఘటనల వెనుక వారికి సమాచారం, సూచనలు ఇచ్చింది ఎవరు అన్న విషయం బహిరంగ రహస్యమే.**

పోలీసులులో ప్రత్యేక బృందాలు వారిని అరెస్టు చేసేందుకు స్థానిక పోలీసుల సహకారం తీసుకోవడం తప్పనిసరి అయితే మరి ఏ పోలీసులు రౌడీషీటర్లకు సమాచారమిచ్చి పారిపోయేలా సహకరించారు అనే ప్రశ్న వినిపిస్తోంది. అంతేకాక పోలీసులు పట్టుకున్నప్పుడు నిద్ర మాత్రలు కానీ విషయం గానీ తీసుకుంటే చికిత్స పూర్తయ్యే వరకు అరెస్టు చేయరని సూచనలు ఇచ్చింది ఎవరు.. పోలీసులా.. న్యాయవాదులా... సీనియర్ క్రిమినల్సా.. అన్న ప్రశ్న తలెత్తుతుంది. ఏది ఏమైనా పీడి యాక్ట్‌లో నేరస్తులను సక్రమంగా అరెస్టు చేయడంలో కర్నూలు జిల్లా పోలీసు యంత్రాంగం విఫలమైందని చెప్పక తప్పదు. ఇందులో ఎవరి ప్రత్యక్ష పర్యవేక్షణ ఉంది అన్న విషయం పక్కనపెడితే పని చేసేందుకు వచ్చిన ప్రత్యేక బృందాలను సైతం పక్కదారి పట్టించేలా పనిచేసిన వారి గురించి ఉన్నతాధికారులకు తెలుసా లేక ఎవరా పనిచేసి పోలీస్ శాఖకు వెన్నుపోటు పొడిచారు అన్న విషయం ఇప్పటివరకు కనుగొనలేదా. మొత్తానికి రౌడీషీటర్లకు కలెక్టర్ ఎస్పీల ఆదేశాలను మీరి సహకరించే పోలీసులు కర్నూలులోనే ఉన్నారన్న విమర్శ వినిపిస్తోంది.


• వివరాలు 2లో


## రౌడీ షీటర్లకు.. బ్రోకర్లు ఎవరు..!?





**కర్నూలు, ప్రభాతవార్త :**



## దొంగలు అరెస్టు..!

**- నంబర్ ప్లేట్లను ట్యాంపరింగ్ చేసి విక్రయాలు**
**- దొంగలను పట్టుకున్న పోలీసులకు ఎస్పీ రివార్డు**

**నంద్యాల క్రైం, నవంబరు 30, ప్రభాతవార్త:** ఉమ్మడి జిల్లాలోని కర్నూలు, నంద్యాల, పొరుగు జిల్లా అయిన కడప ప్రాంతాల్లోని మోటర్ సైకిళ్ళ దొంగతనాలకు పాల్పడిన నీలకంఠం కళ్యాణ్‌చక్రవర్తి, నంద్యాల టౌన్ బొంతల వీధి చీకొండ అర్జున్ నందికోట్కూరు నింధితులను నంద్యాల చెరువుకట్ట ప్రాంతంలో సంచరిస్తు ండగా అరెస్టుచేశాని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రమైన పోలీస్ కార్యాలయలో విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ రమణ, డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, సిఐ కృష్ణయ్య, నరసింహులు, సిసిఎస్ సిఐ రామకృష్ణతో కలిసి నిందితుల వివరాలను వెల్లడించారు. రాష్ట్ర డిజిపి కెవి రాజేంద్రనాధ్‌రెడ్డి, డిఐజి సెంధిల్‌కుమార్, జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అదేశాల మేరకు డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి అద్వర్యంలో విచారణ చేయగా 41 వాహనాలు 6 బుల్లెట్ వాహనాలు, మోటర్ బైకులు, ఒక బులేరా వాహనం దొంగలించినట్లు నిందితులు ఒప్పు కున్నట్లు తెలిపారు. ఇద్దరు దొంగలు రాత్రిపూట టౌన్ అంతా రెక్కి నిర్వహించి ఎక్కడైతే వాహనాలకు తాళలు వుంచి మరిచిపోయినా ఎలక్ట్రికల్ వైయర్ కనెక్షన్ తీసివే యడం, నంబరు ప్లేట్లను ట్యాంప రింగ్ చేసి అతితక్కువ ధరకు విక్రయాలు చేసేవారని తెలిపారు. జల్సాలకు అలవాటుపడి దొంగత నాలు పాల్పడుతున్నట్లు చెప్పారు. ఎస్ఐలు సుబ్బరామి రెడ్డి, టి దస్తగిరిబాబులు పాల్గొన్నారు.

**నిందితులను పట్టుకోవడంలో పోలీసులకు రివార్డు:** నిందితులను చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు ఆనందరావు, మస్తాన్, హేడ్‌కానిస్టేబుల్ ఏసుదాను, మనోహార్, ఎం శాంతిరెడ్డి, రవికుమార్, షెక్ అమీర్‌బాష, శ్రీనివాస్‌రెడ్డి నాగన్నలకు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా రివార్డులు అందించారు.

**మోసగాడు అరెస్టు:** మాయమాటలు చెప్పి వృద్ద మహిళ నుండి బంగారు అభరణాను దోచుకెళ్లిన నంద్యాల పట్టణానికి చెందిన గుర్రం బాలకృష్ణ అనే నిందితున్ని అరెస్టు చేశామని ఎస్పీ తెలిపారు. ఈనెల 24వ తేదిన నంద్యాల టౌన్‌లోని గాంధీచౌక్ వద్ద గల కూరగాయల మార్కెట్‌కు నడిగడ్డ నివాసి అయిన ఎస్ లక్ష్మి బాయి అనే మహిల కూరగాయాలు తీసుకోవడానికి మార్కెట్‌కు వెళ్లింది. అక్కడే ఉన్న నిందితుడు గుర్రం బాలకృష్ణ వృద్దురాలును గమనిం చారు. జగనన్న పథకం కింద బ్యాంకులో రూ45 వేలు ఇస్తున్నా రని మాయమాటలు చెప్పి మహిళను ఆటోలో ఎక్కించుకొని ఆత్మకూరు బస్టాండ్ సమీపం లోని బాలకొండ హాల్ దగ్గర అపారు. బంగారు అభరణాలు వుంటే లోను ఇవ్వరని వృద్ద మహిళకు చెప్పాడు. దీంతో ఆ మహిళ తనమెడలో ఉన్న బంగారు తాళిబొట్టు దండను కూరగాయాల బ్యాంగులో వేసుకుంది. బ్యాంకు వారితో మాట్లాడతానని చెప్పి బ్యాంగులో నున్న నల్లపూసల బంగారు తాళిబొట్టును దొంగలించి పరార్ అయ్యాడు. ఈమేరకు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ బాధితురాలు చేసింది. సిసి పుటేజ్‌ల అధారంగా రెండు టీమ్‌లతో కేసును చేధిం చారు. నిందితుడు నంద్యాల పట్టణంలోని మిషన్ కాంపౌండ్‌కు చెందిన వాడని గుర్తించి అరెస్టు చేసి అతని వద్ద నున్న బంగారు నల్ల పూసల దండను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు.



## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం..

**- మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారే..**



**కోడుమూరు, నవంబర్ 30, ప్రభాతవార్త :** కోడుమూరు సమీపంలో బుధవారం మధ్యాహ్నం 3.00 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం చెందగా మరో ఇద్దరికి తీ వ్ర గాయాలకు గురైయ్యారు. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారు. వివరాలు ఇలా ఉన్నాయి. కోడుమూరు నుంచి ఎపి21 బిజి 8147 గల కారులో కర్నూలుకు వెళ్తున్న షిఫ్ట కారు ప్రమాదవశాత్తు కల్వర్టును ఢీ కొనగా కారులో ప్రయాణిస్తున్న నల్గురులో ఒకే కుటుంబానికి చెందిన మంగళి ఎల్లమ్మరాజు(54), మంగళి వెంకటస్వామి(66), మంగళి నారాయణ (23)లు అక్కడిక్కడే మృతి చెందారు. కారు డ్రైవర్ రఘునాయక్‌కు తీవ్రగాయాలకు గురి కావడంతో అతనిని వైద్య చికిత్సల కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో మంగళి వెంకటస్వామికి కృతిమ కాలు కొరకు తుగ్గలిలోని ఆర్‌డిటి ఆసుపత్రిలో చికిత్స చేసుకొని తిరిగి ప్రయాణం చేశారు. అక్కడి నుంచి కోడుమూరు నుంచి వారి స్వంత ఊరికి బయల్దేరారు. వీరంతా ప్రమాదవశాత్తు కోడుమూరు దగ్గర మృత్యువాతకు గురైయ్యారు. ఈ విషయం తెలుసుకున్న కోడుమూరు పోలీసులు హుటా హుటిని సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం కోడుమూరు సిఐ శ్రీద్దర్ మాట్లాడుతూ మృతులంతా నందికొట్కూరు తాలుకా మిడుతూరు మండలం అలగనూరు గ్రామానికి చెందిన వారు గుర్తించామన్నారు. కారు అతివేగంగా రావడంతో ఈ వేగం వల్ల టైరు పగలడంతో ఎదురుగా ఉన్న కల్వర్టును ఢీ కొట్టిందన్నారు. కల్వర్టును ఢీ కొట్టే సమయంలో ఎదురుగా మరో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తిని ఢీ కొట్టగా మోటార్ సైకిలిస్టు కోడుమూరుకు చెందిన చిన్న ఖాసీంకు గాయాలు కాగా అతనిని కూడా చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తకలించామని చెప్పారు. మృతి చెందిన వారంతా ఒకే కుటుంబంలోని తండ్రీ, కొడుకు, మామలన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు సిఐ శ్రీద్దర్ వివరించారు.



## రూ. 25.61 కోట్లు జిల్లాలో విద్యాదీవెన కింద తల్లుల ఖాతాలో జమ

**- తల్లులకు ప్రశ్నించే హక్కు కల్పించిన ప్రభుత్వం : జిల్లా కలెక్టరు**

**నంద్యాల విద్య, నవంబరు 30, ప్రభాతవార్త:** ఉన్నత విద్యను విద్యారు ్థలు అభ్యసించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం అన్నమయ్య జిల్లా మదనపల్లెలో 4వ విడత జగనన్న విద్యాదీవెన పథకాన్ని ప్రారంభించారు. జిల్లా కేంద్రమైన నంద్యాల్లో జిల్లా కలెక్టరు డా.మన జీర్ జిలాని సామూన్ కలెక్టరేట్ కార్యాలయంలో విడియోకాన్ఫరెన్స్ ద్వారా తిలకించారు. ఈసంరద్బంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం కాకూడదని ఈపథకాన్ని ప్రవేశపెట్టారు. చదువుల ఖర్చుతో తల్లిదండ్రులు అప్పులపాలు కాకుండా ఏ త్రైమాసానికి ఆ త్రైమాసం ముగిసిన వెంటనే విద్యార్థుల తల్లుల ఖాతాలో ఫీజుల మొత్తాలను నేరుగా రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. ఈపథకం కింద ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్‌చదివే అర్హులైన పేద విద్యార్థులు కళాశాలలకు చెలి ంచాల్సిన పూర్తి ఫీజుల మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందన్నారు. కళాశాలలో జవాబుదారి తనం పెరిగేలా విద్యార్థి తల్లులకు ప్రశ్నించే హక్కు కల్పిస్తు నేరుగా వారి ఖాతాలోనే జమచేస్తున్నామన్నారు. జూలై, సెప్టెంబరు త్రైమాసికానికి జిల్లాలో 43,707 మంది విద్యార్థులకు గాను అర్హులైన 38,763 మంది తల్లుల ఖాతాల్లో రూ.25.61 కోట్లు జమచేశారు. ఇందులో ఎస్సీ సంక్షేమం కింద 10,639 మంది విద్యారు ్థలకు 9,394 తల్లుల మంది తల్లుల ఖాతాలో రూ.5.53 కోట్లు, ఎస్టీ విద్యారు ్థలకు 1,417 మంది ఉండగా 1,129 మంది తల్లుల ఖాతాల్లో 0.77 కోట్లు, బిసి విద్యారు ్థలకు 17,099 మంది ఉండగా 15009 మంది తల్లుల ఖాతాలో రూ.9.81 కోట్లు, ఈబిసి కింద 4826 విద్యార్థులు ఉండగా 4,420 మంది తల్లుల ఖాతాలో రూ.4.06 కోట్లు, ముస్లీం మైనార్టీ కింద 6,808 మంది విద్యారు ్థలుండగా 5,985 తల్లుల ఖాతాలో రూ.3.64 కోట్లు, కాపు సంక్షేమం కింద, 2,824 మంది విద్యార్థులుండగా 2,652 మంది తల్లుల ఖాతాల్లో రూ.1.74 కోట్లు, క్రిస్టియన్ మైనార్టీ కింద 94 మంది విద్యారు ్థలుండగా 84 మంది తల్లుల ఖాతాల్లో రూ.0.06 కోట్టు జమచేయడం జరిగింద న్నారు. ఈఅవకాశాన్ని విద్యారు ్థలు సది ్వనియోగం చేసుకొని ఉన్నత చదువులకు అకాంక్షించాలని కలెక్టరు అదేశించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర హస్తకళల డైరెక్టరు సునీత అమృతరాజ్ వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.



## ఆధార్ అప్డేట్ తప్పనిసరిగా చేసుకోవాలి

**: 5సం.లు మరియు 15 సం.లు దాటిన వారు తప్పకుండా బయోమెట్రిక్ అప్డేట్ చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు**

**కర్నూలు, నవంబర్, 30, ప్రభాతవార్త :** ఆధార్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ 10 సంవత్సరాలకు ఒకసారి తప్పనిసరిగా తమ ఆధార్ ను అప్డేషన్ చేయించుకోవాలని, కావున సమీపంలోని గ్రామ, వార్డ్ సచివాలయాలకు వెళ్లి ఆధార్ ను అప్డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్ష తన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) డి. ప్రసాద్, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ నాగేశ్వర రావు, ఆధార్ డైరెక్టర్ భాస్కర్ రావు, ప్రాజెక్ట్ మేనేజర్ జావిద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 239 ఆధార్ నమోదు కేంద్రాలు ఉన్నాయని, ప్రస్తుతం 71 సచివాలయాల్లో ఆధార్ అప్డేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రజలు సచివాలయాలతో పాటు ఆధార్ అప్డేషన్ కు బ్యాంకులు, పోస్టల్ శాఖ తదితర కేంద్రాలను కూడా వినియోగించుకోవచ్చని సూచించారు.. అలాగే 5 సంవత్సరాలు దాటిన తర్వాత, మరియు 15 సంవత్సరాలు దాటిన పిల్లలు తమ బయోమెట్రిక్ అప్డేట్‌ను తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. ప్రతి స్కూల్ లో ఆధార్ అప్డేట్ జరిగేలా చర్యలు తీసుకోవాలని డీఈవో రంగారెడ్డి ని కలెక్టర్ ఆదేశించారు.. ప్రబుత్వ సంక్షేమ పథకాలకు ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉపయోగిస్తున్నందున వాటిని అప్డేట్ చేసుకొని ఉండాలన్నారు. 0 నుండి 5 ఏళ్ల పిల్లలకు 35 శాతం పెండింగ్ ఉందని, వారికి ఆధార్ నమోదు చేసేలా హెల్త్, ఐసీడీఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.. అలాగే ప్రస్తుతం బిడ్డ పుట్టిన వెంటనే శిశువుకు కూడా ఆధార్ నమోదు పై దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు...



సబ్ కలెక్టర్, ఆర్డీవోలు ఈ అంశంపై ప్రతి వారం సమీక్ష చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, కర్నూలు ఆర్డిఓ హరిప్రసాద్, పత్తికొండ ఆర్డిఓ మోహన్ దాస్, డిఈఓ రంగా రెడ్డి, ఐసిడిఎస్ పిడి కుమారి, డిఎంహెచ్ఓ రామగిడ్డయ్య, ఎల్డిఎం వెంకట నారాయణ, పోస్టల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా.. ప్రభుత్వం పనిచేస్తుంది

**: ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి**

**బేతంచెర్ల, నవంబర్30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట ్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. బుధవారం బేతంచెర్ల నగర పంచాయతీ పరిధిలోని 4వ వార్డు నందు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ఆ కుటుంబాలకు అందించిన సంక్షేమ పథకాల వివరాలను తెలపడం జరిగింది. భవిష్యత్తులో మరింత మెరుగైన సంక్షేమ పథకాలు, పిల్లలకు తగిన ఉపాధి కల్పన చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలలో ఎలాంటి సత్యాలులేవని ఆయన అన్నారు. ప్రతిఒక్కరు పనిచేసే ప్రభుత్వాలను గుర్తించాలని ఆయన తెలిపారు. ముందుగా రావుబహదూర్ బీపీ శేషారెడ్డి పేరు మీదుగా ఎన్‌జీవోస్ కాలనీలో ఏర్పాటుచేసిన పార్కును ఆర్థిక మంత్రి ప్రారంభించారు. ఆయన వెంట జెడ్పీ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, నగర పంచాయతీ ఛైర్మన్ సి.హెచ్.చలంరెడ్డి, ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి, వైసీపీ నాయకులు గూని నాగరాజు, బుగ్గన చంద్రారెడ్డి, బలరామిరెడ్డి, ముర్తుజావలి, కమిషనర్ రమేష్ కుమార్, అధికారులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# రౌడీ షీటర్లకు బ్రోకర్లు ఎవరు..?

(మొదటి పేజీ తరువాయి)

తాజాగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జారీ అయిన పీడీ యాక్ట్ అరెస్టులలో మొత్తం ఎనిమిది మంది రౌడీషీటర్లు ఉండగా అందులో నలుగురు కర్నూలు నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోనే ఉన్నారు. మిగిలినవారు ఆదోని పత్తికొండ డివిజన్లకు చెందినవారు. ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లలో ఇద్దరు ఇప్పటికే జైల్లో ఉండగా మరో ఇద్దరు బయట ఉన్నారు. పీడీ యాక్ట్ మేరకు జరిగిన అరెస్టులలో పోలీసుల ఫెయిల్యూర్ ఒక వైపు కన్పిస్తుండగా... మరోవైపు రౌడీ షీటర్లకు సమాచారం అందించిన సిన్సియారిటీ మరో పక్క కనిపిస్తోంది. ఇందులో ప్రధానంగా ఎరుకలి సత్యం చాలా ఏళ్లుగా రౌడీషీట్ ఉన్న వ్యక్తి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ సెటిల్మెంట్ దందా నడుపుతున్నాడు. అతనిని పీడీ యాక్ట్‌లో బుక్ చేశారు. అతనిని అరెస్ట్ చేసేందుకు జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి వచ్చిన బృందానికి సహకరించేందుకు స్థానిక పోలీసులు కలవడం తప్పనిసరి. మరి ఎక్కడ ఎవరు చేశారో తెలియదు గాని సత్యంకు ముందుగా సమాచారం అందింది దీంతో పరారయ్యాడు. ఇక షరీఫ్ నగర్‌కు చెందిన అంజి విషయం కూడా ప్రత్యేకంగా ఉంది. అతనిని అరెస్ట్ చేసేందుకు వచ్చిన పోలీసులు అక్కడ గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. కారణం అంజికి ముందస్తు సమాచారం. పోలీసులు కాపు కాశారని తెలియడంతో జాగ్రత్త పడ్డాడు. సాధారణంగా ఉదయాన్నే తలుపులు తీసే అంజి కుటుంబం పోలీసులు అరెస్టు చేయడానికి వెళ్ళినప్పుడు 10 గంటల వరకు తలుపులు తీయలేదు. అంటే బయట పోలీసులు ఉన్నారన్న విషయం అతనికి ముందే తెలిసిపోయింది. అంతేగాక తలుపులు తీశాక పోలీసులు ఇంట్లో చొరబడగానే నిద్ర మాత్రలు మింగాడు. అతనితో మాత్రలు కక్కించి తీసుకెళ్లారని సమాచారం. కానీ అలాంటి మత్తు మాత్రలు తీసుకున్న వ్యక్తికి చికిత్స చేయించి మత్తు మాత్రల ప్రభావం లేదని తెలిసాకే కోర్టులో హాజరు పరచాలి. కానీ పోలీసులే నిద్రమాత్రలు కక్కించి తీసుకెళ్లి కోర్టులో హాజరు పరిచారు. ఇక వెల్దుర్తికి చెందిన రామాంజనేయులు వివాదం మరో విధంగా ఉంది. రామాంజనేయులును చిన్నటేకూర్లో అరెస్టు చేసి పోలీస్ హెడ్ క్వార్టర్‌కు తీసుకువచ్చారు. అతని వెంటే వచ్చిన అతని సోదరి పురుగుల మందు డబ్బా అందించడంతో అతను తాగాడు ఆ కేసులో చిన్నటేకూర్లో అరెస్టు చేసే సమయంలోనే చాలా వివాదం నెలకొంది. ఉలిందకొండ పోలీసులు కేవలం అరెస్ట్ వరకే బాధ్యత తీసుకున్నారు. తర్వాత మరో పార్టీకి అప్పగించి తప్పుకున్నారు. తర్వాత అతనిని కాపలాతో తీసుకొచ్చిన పోలీసులు అతను పురుగుల మందు తాగే వరకు ఏం చేశారు అనే ప్రశ్నకు ఆస్పత్రిలో చికిత్స చేయించారని సమాధానం తప్ప మరొక సమాధానం లేదు. మొత్తం మీద పీడీ యాక్ట్ మేరకు జరిగిన అరెస్టులలో పోలీసు వ్యవస్థ ఎంత పటిష్టంగా పనిచేస్తుందో తెలుస్తోంది అన్న విమర్శలు గుప్పుమంటున్నయ్. ఈ విషయంలో రౌడీ షీటర్లకు సహకరిస్తున్న వారిని కట్టడి చేయకపోతే మరింత అబాసుపాలు అయ్యే అవకాశం ఉంది

# త్రైమాసిక ఫీజు రీయింబర్స్మెంట్

**: జిల్లా వ్యాప్తంగా అర్హులయిన తల్లుల ఖాతాల్లో రూ.24.78 కోట్లు జమ**

**: జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు**



**కర్నూలు, నవంబరు 30, ప్రభాతవార్త :** ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థులు పేదరికం వల్ల చదువు ఆగిపోకుండా చూడడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అందుకుగాను జగనన్న విద్యా దీవెన కింద 2022 జులై - సెప్టెంబర్ త్రైమాసికానికి సంబంధించిన పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ మొత్తాన్ని జిల్లా వ్యాప్తంగా అర్హులయిన 46,377 మంది విద్యార్థులకు చెందిన 41,230 మంది తల్లుల ఖాతాల్లో రూ.24.78 కోట్లు జమ ప్రభుత్వం జమ చేసిందని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు పేర్కొన్నారు. బుధవారం జగనన్న విద్యా దీవెన ద్వారా జులై - సెప్టెంబరు 2022 త్రైమాసికానికి సంబంధించిన పూర్తి స్థాయి ఫీజు రీయింబర్స్మెంట్ మొత్తాన్ని ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి అన్నమయ్య జిల్లా మదనపల్లె నుంచి బటన్ నొక్కి విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సుంకేసుల రోడ్ సమీపంలో ఉన్న సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాలలో జిల్లా కలెక్టర్ తో డిసిఎంఎస్ ఛైర్మన్ శిరోమణి, బీసీ సంక్షేమ అధికారి వెంకట లక్ష్మమ్మ, గిరిజన సంక్షేమ అధికారి శ్రీనివాస రావు తదితరులు పాల్గొని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్య ద్వారానే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతారని అందుకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న విద్యా దీవెన పథకాన్ని అమలు చేసిందన్నారు. ఈ పథకం ద్వారా వివిధ కోర్సుల్లో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు ఎటువంటి ఫీజు కష్టాలు లేకుండా జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా కానుక, అమ్మఒడి తదితర పథకాలతో ఎంతో మంది విద్యార్థుల జీవితాలలో ప్రభుత్వం వెలుగు నింపిందన్నారు. కేవలం విద్య ద్వారానే కుటుంబాల రూపు రేఖలు మారుతాయన్నారు. ముఖ్యంగా ఆదోని పరిసర ప్రాంతాలలో అక్షరాస్యత శాతం చాలా తక్కువగా ఉందని ఆ పరిసర ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ముందుకు వెళ్లాలన్నారు. విద్యార్థులు విద్యను అభ్యసించి రాబోయే తరాలకు దిశానిర్దేశం చేయాలన్నారు. విద్యార్థులు అందరూ ఇలాంటి సువర్ణ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. గతంలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ నగదు నేరుగా కాలేజ్ యాజమాన్య ఖాతాల్లో జమ చేయడం జరిగేదని, కానీ ఇప్పుడు నేరుగా తల్లుల ఖాతాల్లో జమ చేయడం ద్వారా తల్లిదండ్రులు కాలేజీలకు వెళ్లి వారు విద్యార్థులకు అందిస్తున్న మౌలిక సదుపాయాల గమనించి విద్యార్థుల ప్రతిభను ఉపాధ్యాయులతో చర్చించి ఫీజు రీయింబర్స్మెంట్ ద్వారా జమైనా నగదు మొత్తాన్ని కాలేజ్ వారికి చేయించవల్సిందిగా విద్యార్థుల తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ సూచించారు. కర్నూలు జిల్లాలో జగనన్న విద్యా దీవెన క్రింద 46,377 మంది విద్యార్థుల తల్లుల ఖాతాలలో రూ.24.78 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. ఇందులో 11,732 మంది ఎస్సీ సంక్షేమ విద్యార్థులకు రూ.5.79కోట్లు, 856 మంది ఎస్టీ సంక్షేమ విద్యార్థులకు రూ.0.48 కోట్లు, 24,838 మంది బీసీ సంక్షేమ విద్యార్థులకు రూ.13.03 కోట్లు, 2480 మంది ఈబిసి విద్యార్థులు రూ.2.01 కోట్లు, 753 మంది కాపు విద్యార్థులు రూ.0.45 కోట్లు, 5573 మంది ముస్లిం మైనారిటీ విద్యార్థులు రూ.2.92 కోట్లు, 145 మంది క్రిస్టియన్ మైనారిటీ విద్యార్థులు రూ.0.10కోట్లు లబ్ధి పొందారన్నారు.

## మున్సిపల్ అధికారులపై జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేసి మాజీ ఎమ్మెల్యే భూమా

**- ఆక్రమణలుంటే మేమే స్వచ్ఛందంగా తొలగిస్తాం - భూమా**



**నంద్యాల, నవంబరు 30, ప్రభాతవార్త:** రాజకీయ కక్షతో ప్రతినిధుల వత్తిడితో టిడిపి అయిన ప్రతిపక్ష నేతలను ఇబ్బంది పెడుతున్న మున్సిపల్ అధికారుల దూకుడుకు కళ్లెం వేయాలని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనందరెడ్డి, మాజీ కౌన్సిలర్ కొండారెడ్డి జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్‌ను కోరారు. బుధవారం జిల్లా కలెక్టరును కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. పట్టణంలోని రైల్వేస్టేషన్‌సమీపంలో ఓ ప్రైవేట్ హోటల్, లాడ్జిని మాజీ కౌన్సిలర్ నిర్మించారని భవన నిర్మాణం చేపట్టేటపు ్డు మున్సిపల్ అధికారుల అనుమతితోనే అప్రూవల్ తీసుకొని టౌన్ ప్లానింగ్ నిబంధనల మేరకు ఎలాంటి అక్రమణలు లేకుండా నిర్మాణం చేశామన్నారు. అయితే ఇటీవల అక్రమణల తొలగింపు పేరుతో మున్సిపల్ సిబ్బంది ప్రతిరోజు తమ ప్రాంగణం వద్దకు వస్తు లొల్లి చేస్తున్నారన్నారు. సాక్షాత్తు మున్సిపల్ కమిషనరు చింతా రవిచంద్రారెడ్డి ఆప్రాంతాన్ని పరిశీలించి ఎలాంటి అక్రమణలు లేవని దృవీకరించుకున్నారని కానీ స్థానిక అధికార పార్టీ కౌన్సిలర్ వత్తిడితో సిబ్బంది వచ్చి వేదిస్తున్నారని భూమా, మాజీ కౌన్సిలర్ కలెక్టరు దృష్టికి తెచ్చారు. భూమా మాట్లాడుతూ అక్రమణలకు మేం వ్యతిరేకం కాదని అక్రమణలు లేకున్నా రాజకీయ కక్షతో అధికారులు వత్తిడి తెస్తున్నారని ఫిర్యాదు చేశారు. విషయం సావధానంగా విన్న కలెక్టరు కమిషనరుతో మాట్లాడి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చుస్తానని హామి ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.

## అంగరంగ వైభవంగా సుబ్రమణ్యేశ్వర స్వామి షష్టి ఉత్సవాలు



**మద్దికెర, నవంబరు 30, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో ఉన్నటువంటి సుబ్రమణ్యేశ్వర స్వామి దేవాలయంలో భక్తుల నడుమ అంగరంగ వైభవంగా షష్టి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం పిజెఆర్ సోషల్ సర్వీసెస్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, తెదేపా సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామప్రజలు శాలువా, పూలమాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం జీవానందరెడ్డి సుబ్రమణ్యేశ్వర స్వామిని దర్శించుకున్నారు. వచ్చిన భక్తులకు జీవానందరెడ్డి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం స్వామి వారి పల్లకిని జీవానందరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రామవారి పల్లకిని గ్రామమంతా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా జీవానందరెడ్డి మాట్లాడుతూ గ్రామం నందు ఉన్నటువంటి ప్రజలందరు కలిసికట్టుగా ఉండి ప్రతి ఏడాది ఉత్సవాలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. మూడురోజుల పాటు పూజా కార్యక్రమం, హోమం స్వామి వారి పల్లకి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌నాయుడు, శ్రీరాములు, మారుతి వరప్రసాద్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, మణికంఠ, నాగభూషణం, ఆదినారాయణరెడ్డి, పాలాక్షి రెడ్డి, టీస్టాల్ మున్నా, అన్నమయ్య, సుంకిరెడ్డి, శివరామిరెడ్డి, గోవిందు, హరి, చాంద్‌బాషా, ఆదిశేషు, దా మక్బుల్, రాము, ఓబులేష్, మహబూబ్ బాషా, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గిరిజన అశ్రమ పాఠశాలను తనిఖీచేసిన డిఎంఅండ్‌హెచ్ఓ

**మహానంది, వంబరు 30, ప్రభాతవార్త:** మహానందిలో గిరిజన అశ్రమ పాఠశాలను జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ వెంకటరమణ అకస్మికంగా తనిఖీచేశారు. విద్యార్థులకు సంబంధించిన రక్తపరీక్షలను, ఎత్తు, బరువులను పరిశీలించారు. విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం పాఠశాల యొక్క వసతి సముదాయాలను వసతి వంటశాలను, టాయిలెట్‌ను పరిశీలించారు. అన్ని బాగా మెయింటెన్స్ చేస్తున్నారని విద్యార్థులకు రక్తహీనత, జ్వరాలులేవన్నారు. పాఠశాల అవరణ పరిశుభ్రంగా ఉందని తెలిపారు. అనంతరం పాఠశాల హెచ్ఎం అమ్మమ్మను అడిగి పలువిషయాలు తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్ర డాక్టర్లు చంద్రశేఖర్, రూపేంద్రనాధ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు గంగ కార్యాలయానికి విద్యుత్‌షాక్

**-రూ.3.50 లక్షల బకాయిలతో విద్యుత్ తొలగింపు**

**నంద్యాల, నవంబరు 30, ప్రభాతవార్త:** విద్యుత్‌బకాయిలు చెల్లింపులు అధికంగా ఉండడంతో పట్టణంలోని తెలుగుగంగ కార్యాలయానికి విద్యుత్ అధకారులు షాక్ ఇచ్చారు. విద్యుత్ బకాయిలు రూ.3.50 లక్షలు ఉండడంతో ఉన్నతాధికారుల అదేశాల మేరకు కార్యాలయానికి విద్యుత్‌సరఫరాను నిలిపివేశారు. దీంతో ఉద్యోగస్థులు, సిబ్బంది సెల్‌ఫోన్ లైట్లతో విధులు నిర్వహిస్తున్నారు. అసముదాయంలో తెలుగుగంగ కార్యాలయంలో అతిథిగృహం కూడ ఉంది. దీంతో ఉద్యోగస్థులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. సీనియర్ అసిస్టెంట్ దనుంజయ్ మాట్లాడుతూ పలుమార్లు ప్రభుత్వానికి నివేదికలు పంపామని పై నుంచి నిధులు రాకపోవడంతో చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్యుత్‌శాఖ అధకారులు బిల్లు మొత్తం చెల్లిస్తే విద్యుత్ కనెక్షన్ ఇస్తామని పేర్కొంటున్నారు. ప్రభుత్వ కార్యాలయానికే ఈసంఘటన జరగడంతో ప్రజలు విస్తుపోతున్నారు. గత వారం రోజులుగా సిబ్బంది అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## ముఖ్యమంత్రి నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

**-జిల్లా పార్టీ కార్యాలయంలో బాధ్యతల స్వీకరణ**



**కర్నూలు మున్సిపల్, నవంబరు 30, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తనపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నూతన జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన నగర మేయర్ బి వై రామయ్య అన్నారు. బుధవారం జిల్లా పజార్టీ కార్యాలయంలో బివై రామయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమానికి ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, ఎంపీలు పోచా బ్రహ్మనందరెడ్డి, సంజీవ్‌కుమార్, ఎమ్మెల్యేలు హాఫీజ్‌ఖాన్, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డిలు హాజరై బి వై రామయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

## జగన్ ప్రభుత్వానికి అంతిమ గడియలు దగ్గరపడ్డాయి

**కర్నూలు న్యూసిటి, నవంబరు 30, ప్రభాతవార్త:** వైసీపీ ప్రభుత్వం అసమర్థ, దద్దమ్మ, తుగ్లక్ పాలన చేస్తున్న ముఖ్యమంత్రికి అంతిమ గడియలు దగ్గర పడ్డాయని టిడిపి కర్నూలు పార్లమెంటు అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన అదేశాల మేరకు ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే నినాదంతో రాష్ట్రమంతా డిసెంబరు 2వ తేది నుంచి 45 రోజుల పాటు 175 నియోజకవర్గాల్లో కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కర్నూలు జిల్లాలో 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈకార్యక్రమాలు ఉంటాయన్నాయన్నారు. రైతు వ్యతిరేక విధానాల వల్ల రైతులు నష్టపోయారని అధిక పన్నుల భారంతో పేద ప్రజలు ఇబ్బంది పడ్డారన్నారు. తుగ్లక్ పాలనకు చరమగీతం పాడి రాష్ట్రం కోసం పాటుపడే చంద్రబాబును తిరిగి రా ష్ట్రముఖ్యమంత్రిగా చేసేందుకు అందరం కలిసికట్టుగా కృషిచేద్దామన్నారు. కార్యక్రమంలోపార్టీ నాయకులు బత్తిన వెంకటరాముడు, అకెపోగు ప్రభాకర్, ఎల్లప్ప, పరమేష్ బాబురావు, సత్రం రామకృష్ణుడు పాల్గొన్నారు.

## చర్యలు తీసుకోవాలి



**ఆదోనిలీగల్, నవంబర్30, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణశివారులోని దివ్యాంగుల వృద్ధుల ఆశ్రమ స్థలాన్ని కొంతమంది రియల్ ఎస్టేట్ మాఫియాదారులు ధ్వంసం చేసి నేలమట్టం చేశారని, వారిపై దివ్యాంగుల హక్కుల చట్టం ప్రకారంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ విభిన్న ప్రతిభావంతులు హిజ్రాల, వయోవృద్ధుల సంక్షేమశాఖ జిల్లా ఏడీ విజయ్‌కు దివ్యాంగుల సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దివ్యంగుల సంఘం అధ్యక్షుడు ఈరన్న, నాయకులు వెంకటేష్, క్రిష్ణ, రామాంజనేయులు, గోపాల్, అభిలాష్, సుంకన్న, రాజేంద్ర, రామయన్న తదితరులు పాల్గొన్నారు.

## 3న మండల సర్వసభ్యసమావేశం

**క్రిష్ణగిరి, నవంబర్30, ప్రభాతవార్త :** వచ్చేనెల డిసెంబర్3వ తేదిన మండల సర్వసభ్య సమావేశం జరుగునని మండల ఇన్‌చార్జ్ మెహన్‌కుమార్ బుధవారం తెలిపారు. ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ శనివారం రోజు మండలంలోని అన్ని శాఖల అదికారులు మండల సర్వసభ్య సమావేశంనకు హాజరు కావలెనన్నారు. స్థానిక ప్రజాప్రతినిదులు అందరు పాల్గోలన్నారు.

## రైతులకు పొలాలను చూపించాలి

**- ఏపీ రైతుసంఘంజిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్ డిమాండ్**



**మిడుతూరు, నవంబర్30, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన మిడుతూరులోని దళితులకు అలగనూరు గ్రామ పొలిమేరలో పట్టా ఇచ్చిన రైతులకు పొలాలు చూపించాలని ఏపీ రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రైతు సంఘం కార్యాలయంలో రైతులతో సమావేశమయ్యారు. అనంతరం జిల్లా కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ 1996లో ప్రభుత్వం అసైన్‌మెంట్ కమిటీలో తీర్మానం చేసి భూమిలేని దళితుల పేదలకు ఒక కుటుంబానికి రెండు ఎకరాల చొప్పున పట్టాలిచ్చిందని, అయితే 26 సంవత్సరాలు అయ్యిందని, వీరు గతంలో ఆ భూములను బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకున్నారన్నారు. అధికారులు భూములను చూపకపోవడంతో రైతు వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో మిడుతూరు మండలం తహసీల్దార్ కార్యాలయం ముందు రిలే దీక్ష నిర్వహించిన అనంతరం తహసీల్దార్ స్పందించి రైతులకు ఇచ్చినటువంటి భూముల్లో ఎవరూ అనుభవములో ఉన్నారో విచారిస్తామని, అనంతరం రిపోర్టు అనంతరం దళితులు పేద రైతులుగా ఉన్న వారికి 15 రోజుల్లోపు పట్టాలు ఉన్నటువంటి వారికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. 15 రోజులు కాదు కదా రెండు నెలలు గడిచినా నేటికీ సమస్య ఇంతవరకు పరిష్కరించలేదన్నారు. కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్తామన్నారు. దాదాపు 45 మందికి పట్టా ఇచ్చింది వాస్తవమని, సర్వేలో తేలిందని, ఇప్పటికైనా తహసీల్దార్ స్పందించి న్యాయం చేయాలన్నారు. లేకపోతే రైతు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ముందు రిలే దీక్షలు నిర్వహిస్తామని హెచ్చరించారు. జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ మెంబర్ వి.రామకృష్ణ, రైతులు జయరాముడు, సుజ్ఞానం, యేసన్న, సురేష్, పుల్లయ్య, తిరుపతయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఓబులేష్ పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటా ; సురేష్‌నాయుడు



**కౌతాళం, నవంబర్30, ప్రభాతవార్త ;** మంత్రాలయం నియోజకవర్గంలో ఉన్న ప్రతి టీడీపీ కార్యకర్తకు, కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని, సహాయ సహకారాలు అందిస్తానని తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేష్‌నాయుడు అన్నారు. టీడీపీ పార్టీ కార్యకర్త అయిన బంగారయ్య గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ తరపున మీకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని ధైర ం చెప్పారు. తనవంతుగా రూ.10 వేలు, సురేష్‌నాయుడు యూత్ తరపున రూ.16 వేలు, మొత్తం రూ.26 వేలు అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ తెలుగు యువత నాయకుడు సతీష్‌నాయుడు, వలీ, కృష్ణ, షేక్, నాగరాజు, రహమాన్, గొట్లయ్య, రామంజి తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్‌డీఓ నిర్లక్ష్యం.. ప్రతిభగల కబడ్డీ క్రీడాకారులకు అన్యాయం

**పాణ్యం, నవంబర్30, ప్రభాతవార్త ;** డీఎస్‌డీఓ నిర్లక్ష్యంతో ప్రతిభ గల కబడ్డీ క్రీడాకారులకు అన్యాయం జరుగుతోందని, జగనన్న క్రీడాసంబరాల్లో భాగంగా ప్రతిష్టాత్మకంగా రూ.50 లక్షలతో ఏర్పాటు చేసిన ఏపీ సీఎం కప్ ప్రైజ్‌మనీ కబడ్డీ పోటీల్లో భాగంగా నవంబర్ 29వ తేదిన నియోజకవర్గాల స్థాయిలో నంద్యాల పట్టణంలో డీఎస్‌డీఓ రాజు ఆధ్వర్యంలో జరిగిన కబడ్డీ ఫైనల్ పోటీల్లో డోన్ నియోజకవర్గం వర్సెస్ పాణ్యం నియోజకవర్గ జట్ల మధ్య జరిగిన కబడ్డీ పోటీలు వివాదాస్పదానికి గురి అయ్యాయి. ఎక్కువ మంది ప్రజలు అభిమానాన్ని చూసే కబడ్డీ క్రీడల దగ్గర సరైన సౌకర్యాలు చేకూర్చకపోవడం, అర్హత లేని న్యాయ నిర్ణేతల ద్వారా క్రీడా పోటీలు నిర్వహించడం, ప్రతిభ గల క్రీడా రెఫరీలకు ఆహ్వానం ఇవ్వకపోవడం, సీఎం కప్ కమిటీ సభ్యులకు తెలియకుండా నిర్ణయాలు తీసుకోవడం, ఫ్లడైట్లు వెలుతురు లేకుండా రాత్రి వరకు క్రీడలు నిర్వహించడం వివాదాస్పదానికి గురి అయ్యింది. ఫైనల్ మ్యాచ్‌లో చివరి నిమిషంలో పాణ్యం నియోజకవర్గం 2 పాయింట్లు ఆధిక్యతతో ఉన్నది, వెలుతురు లేదని ఉద్దేశ్యంతో ఒక రైడ్ విషయంలో ఒక అంపైర్ ఒక డెసిషన్ సెకండ్ ఎంపైర్ వ్యతిరేక డెసిషన్ ఇవ్వడం జరిగింది. పాణ్యం నియోజకవర్గ జట్టు ఒక పాయింట్‌తో గెలవాల్సిన సమయంలో డీఎస్‌డీఓ రాజు జోక్యం చేసుకుని మరలా మరుసటి రోజు ఉదయం ప్రెస్ మ్యాచ్ పెడతానని నిర్ణయించడం జరిగింది. కానీ పాణ్యం నియోజకవర్గపు క్రీడాకారులు నిర్ణీత సమయానికి రాలేదని, ఎలాంటి ఇంటిమేషన్ ఇవ్వకుండా మేము సాయంత్రం నాలుగు గంటలకు వస్తున్నామని చెప్పినా వినకుండా సీఎం కప్ కమిటీ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా ప్రతిభగల క్రీడాకారులకు పోటీ నిర్వహించకుండా డోన్ నియోజకవర్గం గెలిచినట్లు ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. కబడ్డీ పోటీలు ఆరు మంది న్యాయ నిర్ణేతల ద్వారా నిర్వహించాలి కానీ ఇద్దరే న్యాయ నిర్ణేతల ద్వారా పోటీలు నిర్వహించడం గమనార్హం.

## పోలీసుల అదుపులో ఎర్రమట్టి వాహనాలు

**మహానంది, వంబరు 30, ప్రభాతవార్త:** మహానంది మండలం బసవాపురం సమీపంలో పంటపొలాల్లో అక్రమంగా గ్రావెల్ తరలిసు ్తన్న టిప్పర్లను బుధవారం దాడులు నిర్వహించి పట్టుకున్నారు. అక్రమంగా తరలిస్తున్న ఎర్రమట్టి ప్రొక్కులైన్లను నంద్యాల రూరల్ సిఐ రవీంద్ర పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వాటికి సంబందించిన అనుమతులు ఉన్నాయా లేవా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు.



## అటవీ భూములను సంరక్షించుకోవాలి

**- జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు**




**కర్నూలు, నవంబర్ 30, ప్రభాతవార్త :** జిల్లాలో ఉన్న అటవీ భూములను సంరక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి అటవీ సంరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాల పునర్విభజనకు ముందు లక్షా 21 వేల హెక్టార్ల విస్తీర్ణం ఉండగా పునర్విభజన తర్వాత కర్నూలు జిల్లాలో అటవీ విస్తీర్ణం 35 వేల హెక్టార్లు మాత్రమే ఉందని, మొత్తం విస్తీర్ణంలో కేవలం 4.12 శాతం మాత్రమే అడవులు ఉన్న నేపథ్యంలో జిల్లాలోని అటవీ భూములను సంరక్షించుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే జింకల నుండి పంటలను, మనుషుల నుండి కూడా జింకలను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. కర్నూలు నగర ప్రజలకు ఆహ్లాదాన్ని, ఆరోగ్యాన్ని కలిగించే గార్గేయ పురం నగరవనానికి సందర్శకులు పెరిగేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.. వెంగన్న బావి సమీపంలోని పుల్లయ్య పార్క్ పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జగనన్న శాశ్వత భూ రక్ష మరియు భూ హక్కు పథకం కింద సర్వే నిర్వహించే సమయంలో అటవీ శాఖ భూముల హద్దులు గుర్తించేందుకు వీలుగా అటవీశాఖ అధికారులు కూడా పాల్గొనేలా తహసీల్దార్లు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. అటవీ భూములు ఆక్రమణ లకు సంబంధించి అటవీ శాఖ, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.. అటవీ భూములకు పరిహారంగా అటవీ శాఖకు అందచేసిన భూములకు సంబంధించిన రికార్డులను అటవీ శాఖ అధికారులకు అందచేయాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులకు సూచించారు.. అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణకు వీలుగా సచివాలయ సిబ్బంది, సంబంధిత అటవీ శాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేసి, సకాలంలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారుసమావేశంలో జాయింట్ కలెక్టర్ రామ సుందర్ రెడ్డి, డిఎఫ్‌వో శివ శంకర రెడ్డి, డిఆర్ఓ నాగేశ్వర రావు, డ్వామా పిడి అమర్ నాథ్ రెడ్డి, ఆర్డీవోలు, ఫారెస్ట్ శాఖ అధికారులు పాల్గొన్నారు..

## టీడీపీ ఆవిర్భావంతోనే రాష్ట్రంలో బీసీలకు రాజ్యాధికారం

**- టీడీపీ నాయకులు**




**బేతంచెర్ల, నవంబర్30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించడంతోనే బీసీలకు రాజ్యాధికారం దక్కిందని రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి వలసల రామకృష్ణ, టీడీపీ బీసీసెల్ రాష్ట్ర కన్వీనర్ నాగేశ్వరరావు యాదవ్, డోన్ నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం సుబ్బారెడ్డిలు అన్నారు. బుధవారం స్థానిక జీఎస్సార్ ఫంక్షన్‌హాల్ నందు టీడీపీ నియోజకవర్గ బీసీసెల్ ప్రమాణస్వీకారోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1983 వరకు రాష్ట్రంలో రాజ్యాధికారం కేవలం అగ్రవర్ణాల చేతిలోనే ఉండేదన్నారు. నందమూరి తారక రామారావు టీడీపీని స్థాపించిన తరువాత 56శాతం బీసీలకు రాజకీయాలలో ప్రవేశం కల్పించడం జరిగిందన్నారు. అప్పటి నుండే బీసీల్లో రాజకీయ చైతన్యం పెరిగిందని ఎంతో మంది బీసీ నాయకులు ఉన్నత పదవులు అలంకరించారని వారు గుర్తు చేశారు. రామారావు స్ఫూర్తిని ప్రస్తుత టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కొనసాగిస్తున్నారని వారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక పాలనను పారదోలేందుకు బీసీలందరూ సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి టీడీపీ నాయకులను, కార్యకర్తలను వేధించడం మానుకోవాలని హితవు పలికారు. త్వరలోనే మూటెముల్లె సర్దుకోనిపోయే కాలం వస్తున్నన్నది గుర్తించాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వేధించిన విధంగా మన ప్రభుత్వం వేధించబోదన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని తెలిపారు. 2024లో జరిగే ఎన్నికలు కురుక్షేత్రం లాంటివని ప్రస్తుత వైఎస్సార్‌సీపీ నాయకులు నరరూప రాక్షసులని వారిని ఎదుర్కొనేందుకు సంఘటితం కావడమే ఆయుధమని అందుకు ప్రతిఒక్కరు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బీసీసెల్ నియోజకవర్గ అధ్యక్షులుగా ఎర్రమల్ల నాయుడు, ఉపాధ్యక్షులుగా రంగయ్య గౌడ్, డోన్ పట్టణ బీసీసెల్ అధ్యక్షులుగా చక్రపాణిలతో కూడిన 23మందితో ప్రమాణస్వీకారం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి రవీంద్రనాయక్, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, మండల కన్వీనర్ యల్ల నాగయ్య, నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు పోలూరు వెంకటేశ్వరరెడ్డి, డోన్ మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ మురళీకృష్ణ గౌడ్, నంద్యాల జిల్లా బీసీసెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల మల్లికార్జున, పలువురు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్యకర్తను పరామర్శించిన గౌరువెంకటరెడ్డి

**ఓర్వకల్, నవంబర్30, ప్రభాతవార్త ;** నన్నూరు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త బోయ ట్రాక్టర్ నారాయణ అనారోగ్యంతో కర్నూలు జనరల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి బుధవారం చికిత్స పొందుతున్న బోయ ట్రాక్టర్ నారాయణను, ఆయన కుటుంబ సభ్యులకు ఆస్పత్రిలో పరామర్శించి ధైర్యంగా ఉండాలని చెప్పారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరినట్లు చెప్పారు. పరామర్శించిన వారిలో టీడీపీ జిల్లా నాయకులు బి.విశ్వేశ్వరరెడ్డి, పాణ్యం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు తలారి విజయుడు, మండల నాయకులు నాగేశ్వ రరావు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దంత పరీక్షలు



**ఆదోనిటౌన్, నవంబర్30, ప్రభాతవార్త ;** ఇండియన్ మెడికల్ అసోసియేషన్, లయన్స్ క్లబ్, డెంటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. ఈ మేరకు దంత వైద్యులు వినయ్‌కుమార్, రవికిరణ్, రామయ్య 150 మంది విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ గోపినాథ్ విద్యార్థులకు దంతాల నుంచి ఎలా సమస్యలు వస్తాయి, వాటిని ఎలా పరిష్కరించుకోవాలనే విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అసోసియేషన్ సభ్యులు, వైద్యులు రంజిత్‌కుమార్, వసుధ, అల్తాఫ్, శివప్రకాష్‌రెడ్డి, ఉషారావు, క్రిష్ణమూర్తి, వెంకేష్‌బాబు, ఓంప్రకాష్, పాఠశాల ఉపాధ్యాయులు ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జ్వాలవీరభద్రస్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్30, ప్రభాతవార్త :** లోకకల్యాణం కోసం దేవస్థానం బుదవారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలోని వీరభద్రస్వామివారికి(జ్వాలవీరభద్రస్వామివారికి)విశేష పూజలు నిర్వహించడం జరిగింది.ఆలయప్రాంగణంలోని మల్లికార్జుస్వామివారికి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు.శిల్పాశాస్త్ర పరిబాషలో ఈ స్వామికి అఘోరవీరభ్ద్రమూర్తి అని పేరు కూడా ఉంది.కాగా ప్రతి బుదువారం ప్రదోషకాలంలో విశేష అబిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది.కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజను నిర్వహించబడింది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ,ఫలు రకాల ఫలోదాకాలతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్దజలంతోనూ విశేష అభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడింది.

## రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు విధ్యార్థులు ఎంపిక



**వగరూరు(మంత్రాలయం), నవంబర్ 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వగరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పిడి రాము బుధవారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న కమ్మరి శశిధర్, ఖలీల్ అనే విద్యార్థులు నవంబర్ 28వ తారీఖున నంద్యాలలో జరిగిన అండర్-14 జిల్లాస్థాయి బేస్‌బాల్ పోటీలలో తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. విద్యార్థుల ఉన్నత ప్రతిభలో కృషిచేసిన పిడి రామును ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ అభినందించారు.విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లికార్జున,గోపి,నాగరాజు,పూజిత,శ్రీనాథ్,సువర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణంపై లబ్ధిదారులకు అవగాహన



**గడివేముల, నవంబర్30, ప్రభాతవార్త ;** మండలంలోని గడిగరేవుల గ్రామ సచివాలయంలో హౌసింగ్ లే అవుట్‌లో ఇళ్ల నిర్మాణంపై లబ్ధిదారులతో బుధవారం ఎంపీడీఓ విజయసింహారెడ్డి, హౌసింగ్ ఏఈలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ విజయసింహారెడ్డి మాట్లాడుతూ హౌసింగ్ లేఅవుట్‌లలో ఇళ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులు ముందుకు రావాలని కోరారు. అలాగే హౌసింగ్ ఏఈ అన్వర్‌బాషా మాట్లాడుతూ నవరత్నాలు పేదలందరికీ ఇల్లు నిర్మాణం గురించి లబ్ధిదారులకు వివరంగా తెలియజేశారు. ప్రభుత్వ నిధులు విడుదల మరియు ఇసుక సిమెంట్ మెటీరియల్ ఏ విధంగా ఇస్తారు, ఏ స్టేజిలో ఎంత ఇస్తారు అని క్లుప్తంగా వివరించారు. ఇళ్ల నిర్మాణం కోసం సుముఖత వ్యక్తం చేసిన వారి వివరాలను ఇంజనీరింగ్ అసిస్టెంట్‌కి ఇస్తే వారి లాగిన్ ద్వారా అప్‌లోడ్ చేస్తారని, ఆ తర్వాత ప్రభుత్వం మంజూరు చేస్తారని, వెంటనే లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణం చేపట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ కాలిక్‌బాషా, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ సలీం, పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ జయకృష్ణ, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి సచివాలయంలో ఎన్నికల ప్రచారం



**నంద్యాల క్రైం, నవంబరు 30, ప్రభాతవార్త:** జరగనన్ను పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని బలపరిచి ఓట్లు వేసి గెలిపించాలని వైయస్‌ఆర్‌సిపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి కోరారు. బుధవారం నంద్యాల పట్టణంలోని వార్డు సచివాలయాన్ని సందర్శించి ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. ఏవరైనా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదుచేసుకోని యెడల సాంకేతిక కారణాల వల్ల తిరస్కరణకు గురైన వారు ఈనెల నవంబరు 23 నుండి డిసెంబరు 9 వరకు రెండవ విడతలో నమోదుచేసుకోవాలని అవగాహనకల్పిస్తు ప్రచారం నిర్వహించారు. వైసీపీప్రభుత్వంలో నిరుద్యోగ సమస్యను పారద్రోలాని గుర్తుచేశారు. అప్పటి పాలకులు బాబు వస్తే జాబు వస్తుందని తప్పుడు వాగ్దాలు చేసి నిరుద్యోగులనుమోసం చేశారని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనాడు పాదయాత్రలో జాబ్ కాలెండర్‌ను విడుదల చేశారు. విడతల వారిగా ఉద్యోగాలను భర్తీచేస్తున్నారన్నారు. గ్రామస్వరాజ్య నేపథ్యంలో సచివాలయ సంస్థను ఏర్పాటు చేసి లక్షన్నర పైబడి చిలుకు ఉద్యోగాలు ఇచ్చారని గుర్తుచేశారు.అభ్యర్థితో పాటు వైసీపీ కౌన్సిలర్లు, కో-ఆర్డినేటర్లు, కార్యకర్తలు, ప్రభుత్వ సంఘనాయకులు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇకమీదట పదవతరగతి పరీక్షలు రద్దు

- ఎంఫిల్ కూడ రద్దే

-కొత్త విద్యావిధానానికి కేంద్ర మంత్రివర్గం అమోదం



**నంద్యాలవిద్య, వంబరు30, ప్రభాతవార్త:** నూతన జాతీయ విద్యావిధానానికి కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలను బుధవారం జారీచేసింది. 36 సంవత్సరాలు తరువాత విద్యావిధానంలో వినూత్న సంస్కరణలు, మార్పులుచేస్తు కేంద్ర ప్రభుత్వం మంత్రివర్గ అమోద ముద్ర తెలిపింది. కొత్త జాతీయ విద్యావిధానం 2020కి మంత్రివర్గం గ్రీన్‌సిగ్నిల్ ఇవ్వడంతో నూతన విద్యావిధానంలో మార్పులు ప్రాథమికస్థాయి నుంచి ఉన్నతస్థాయి వరకు నూతనంగా మార్పులు వచ్చాయి. ఇందులో ఐదుసంవత్సరాల ఫండమెంటల్‌లో నాలుగు సంవత్సరాలకు నర్సరీ, ఐదు సం: జూనియర్ కింగ్‌గార్డన్, 6 సంవత్సరాలకు సీనియర్ కింగ్‌గార్డన్, 7 సంవత్సరాలు మొదటి తరగతి, 8 సంవత్సరాలకు రెండవ తరగతి, మూడు సంవత్సరాల ప్రీపార్టరీలో 9 సంవత్సరాలకు మూడవ తరగగి, 10 సంవత్సరాలకు 4వ తరగతి, 11 సంవత్సరాలకు 5వ తరగతి ఉంటుంది. మూడు సంవత్సరాల మిడిల్ విద్యావిధానంలో 12 సంవత్సరాలకు 6వ తరగతి, 13 సంవత్సరాలకు 7వ తరగతి, 14 సంవత్సరాలకు 8వ తరగతి నాలుగు సంవత్సరాల సెకండరీ విద్యా విదానంలో 15 సంవత్సరాలకు 9వ తరగతి, 16 సంవత్సరాలకు ఎస్ ఎస్‌సి, 17 సంవత్సరాలకు ఎఫ్‌వైజెసి, 18 సంవత్సరాలకు ఎస్‌వై జెసి, డిగ్రీ నాలుగు సంవత్సరాలు విద్యావిదానాన్ని అమలులోకి తెచ్చారు. పదవ తరగతిబోర్డు ముగిసింది. ఎంఫిల్ కూడ రద్దు అయింది. ఈవిద్యావిదానంలో 5వ తరగతి వరకుమాతృబాష నిర్వహించాలి 9 నుంచి 12 తరగత వరకు సెమిస్టర్‌లో పరీక్ష ఉంటుంది. కళాశాల డీగ్రీ మూడు, నాలుగు సంవత్సరాలు ఉంటాయి. ఎంఎ విద్యార్థులకు నేరుగా పిహెచ్‌డి చేసుకునే అవకాశం కల్పించారు. ఉన్నత విద్యలో అనేక సంస్కరణలు చేశారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, డీమ్డ్ కళాశాలలకు, సంస్థలకు యూనివర్సిటిలకు ఏకరూప నియమాలు వర్తిస్తాయని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో కార్పొరేట్‌స్థాయిలో వైద్యం - ఎంపిపి సంజీవరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న అభివృద్ధి కమిటీ చైర్మన్

**బండిఆత్మకూరు, నవంబరు 30, ప్రభాతవార్త:** ప్రభుత్వాసుపత్రిలో కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా మౌళిక సదుపాయాలు కల్పిస్తామని బండిఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎంపిపి దేరెడ్డి చిన్నసంజీవరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన బండిఆత్మకూరులోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో కమిటీ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉన్న సదుపాయాల కంటే ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో త్వరలో అపరేషన్ థియోటర్ ఏర్పాటు చేస్తామని మండలంలోని ప్రజలందరు ఇతర ప్రాంతాలకు వైద్యం కొరకు వెళ్లకుండా ఇక్కడ అన్ని సౌకర్యాలు కల్పస్తున్నామని ఆయన ఈసందర్భంగా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వైద్యసౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి అర్థికంగా దెబ్బతినకుండా ఉండేందుకు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని ఆయన తెలిపారు. మెడికల్ అఫీసర్లు సవిత, భావనరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ అసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా తగిన విధంగా చికిత్స అందిస్తున్నామని అన్ని సమయాల్లో వైద్యపరీక్షలు చేసేవిధంగా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. మండలంలోని ప్రజలందరు ఏలాంటి అరోగ్యసమస్యలున్నా అసుపత్రికి వచ్చిన చికిత్స చేయించుకోవాలని వారు తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు తహాశీల్దార్ ఉమారాణి, ఎంపిడిఓ వాసుదేవగుప్తా, సర్పంచు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ అరాచక పాలనకు అడ్డుకట్ట వేద్దాం

**- టిడిపి అంటే బిసిల పార్టీ - టిడిపి బిసి రాష్ట్ర అధికార ప్రతినిధి**



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధికార ప్రతినిధి

**నంద్యాల విద్య, వంబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలన సాగుతుందని బిసిలంతా ఐక్యమత్యంతో పోరాడి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి తెచ్చి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబును గద్దెమీద కూర్చోబెట్టాలని టిడిపి రాష్ట్ర బిసిసెల్ అధికార ప్రతినిధి బి గోవిందనాయుడు పేర్కొన్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జీ ధర్మవరం సుబ్బారెడ్డి అధ్వర్యంలో బేతంచెర్లలో బిసిల ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంలో గోవిందనాయుడు మాట్లాడుతూ ఎన్నికల ముందు వైసీపీ నాయకు జగన్‌రెడ్డి ప్రజల ముందుకువచ్చి ఒక్క చాన్స్ అంటూ వచ్చి రాష్ట్రాన్ని అప్పులమయంగా చేసి ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్నారంటూ విమర్శించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బిసి సంక్షేమం కోసం అదరణతో పాటు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి వారి మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. బిసిలు టిడిపి పార్టీకి వెన్నముక లాంటివారని టిడిపి పార్టీ నుంచి బిసిలను ఏవరు వేరుచేయలేరని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి టిడిపి కార్యకర్తలు బిసి నాయకులు కలిసి కట్టుగా పోరాడి నంద్యాల పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ స్థానాలు కైవసం చేసుకోవాలని అందుకు ప్రతికార్యకర్త తెగువతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కర్నూలు జిల్లా పర్యటనలో చంద్రబాబుకు వచ్చిన ప్రజలను చూసి వైసీపీ నాయకులకు గుండెల్లో గుబులు రేకెత్తించి వెంటనే జిల్లా పార్టీ అధ్యక్షుల మార్పు చేశారంటే వైసీపీకి రోజులు దగ్గరపడ్డాయని ప్రజలు వైసీపీని బంగాళఖాతంలో కలిపేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. సమావేశంలో రాష్ట్ర బిసి మండల, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## మినరల్‌వాటరు స్కీంకు బోరు నీరు నిరాకరణ - యుద్దప్రాతిపదికన నూతన బోరు



**అమడాల(కోవెలకుంట్ల), నవంబరు 30, ప్రభాతవార్త :** మనిషి తన జీవిముతో ఇతరులకు అన్నం దానము చేయ్యలేక పోయిన గుక్కెడు మంచి నీరు ఇవ్వాలనే నానాడీఉంది. కాని పదిమందికి మినరల్ వాటరును అందించే స్కీంకు బోరు నీటిని ఇవ్వక పోవడముతో సర్పంచు మద్దిలేటి యంయల్ఎ కాటసాని అదేశాల మేరకు యుద్ద ప్రాతిపదిక నూతన బోరు వేశారు. వివరాలోకి వెల్లితే కోవెలకుంట్ల మండలంలోని అమడాల గ్రామం మెట్ట వద్ద యంయల్ఎ కాటసాని.రామిరెడ్డి తన సొంత నిదులతో మినరల్ వాటరు స్కీంము నిర్మించారు. అలాగే గ్రామంలోకూడా నిర్మించారు. అయితే మెట్ట వద్ద ఉన్న స్కీంకు అక్కడే ఉన్న అశ్రమానికి సంబందించిన బోరుకు కనెక్షన్ ఇచ్చారు. అయితే ఉన్నటుండి అక్కడ ఉన్న కమిటి స్కీంకు బోరు నీటి వాడుకోవద్దని తెగేసి చెప్పారని సర్పంచు మద్దిలేటి చెప్పారు. దీనితో విషయాన్ని యంయల్ఎ కాటసాని.రామిరెడ్డి దృష్టికు తీసుకుని వెళ్లానని సర్పంచు చెప్పారు. మెట్ట వద్ద మినరల్ స్కీంకు మూడు రోజులు నుండి మంచి బంద్ చేశారని ఈ విషయాన్ని యంయల్ఎకు చెప్పగా వెంటనే అక్కడే కొత్త బోరు వేయించాలని అదేశాలు జారీ చేశారు. దీనితో బుదవారము సాయంత్రము మెట్ట వద్ద ఉన్న స్కీంకు నూతన బోరు వేయించామని చెప్పారు. దీనికి వైసిపి నాయకుడు శంకరయ్యతో భూమి పూజ చేయించి బోరు వేయించడము జరిగిందని చెప్పారు. ప్రజలదాహార్తిని తీర్చడానికి అడిగిన వెంటనే బోరు వేయాలని అదేశాలుజారీ చేసిన యంయల్ఎకి అమడాల ప్రజలతరుపున కృతజ్ఞతులు చెప్పామని సర్పంచు మద్దిలేటి చెప్పారు.

## సాదా సీదాగా మండల సర్వసభ్య సమావేశం



**నందవరం, నవంబరు 30, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని బుధవారం ఎంపిపి లక్ష్మీదేవమ్మ అధ్యక్ష తన ఎంపిడిఓ రాణేమ్మ అధ్వర్యంలో నిర్వహించారు. ఈసమావేశంలో వివిధ శాఖల అధికారులు వారి నివేదికలను చదివి వినిపించారు. అందులో భాగంగా పంచాయితీరాజ్ శాఖ తరుపున మండలం మొత్తం 53 బిల్డింగులు జరుగుతున్నాయని పంచాయితీరాజ్‌శాఖ అధికారి జయన్న వివరించారు. జలమిషన్ కింద మండలానికి త్రాగునీటి లక్ష్యంగా 12 కోట్ల 45 లక్షల రూపాయలు ప్రభుత్వం నుంచి మంజూరు అయ్యాయని ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ వెంకటరాముడు తెలిపారు. ఈనిధుల ద్వారా గ్రామంలో ప్రతిఇంటికి కుళాయిల ద్వారా నీరు అందిస్తామన్నారు. మండలంలోని నాలుగు గ్రామాలలో జగనన్న రీసర్వే జరిగిందని రీ సర్వే ద్వారా పూర్తి అయిన గ్రామాల్లో వాటికి సంబంధించిన భూ హక్కుపత్రాలను త్వరలో మంజూరు చేస్తామన్నారు. సమావేశంలో గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచుల సమస్యలను అధికారులకు తెలిపారు. అధికారులు స్పందించి అన్ని గ్రామాల్లో తమదృష్టికి తెలిపిన సమస్యలను త్వరలోనే సమావేశ అజెండా ప్రకారం నెరవేర్చుతామన్నారు. ఈకార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్, గ్రామ ఉపసర్పంచ్ శివారెడ్డి గౌడ్, ముగతి సర్పంచ్ విరుపాక్షిరెడ్డి, తోట సావిత్రి, ఎంపిటిసిలు, పురుశోత్తమ్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, షెక్ అహమ్మద్, శంకరమ్మ, అధికారులు ఉపాధి ఏపిఓ మాలిబాష, వెలుగు ఏపిఎం వీరన్న, ఏఓ కృష్ణమూర్తి, పశువైద్యాధికారి నరేంద్రనాథ్‌రెడ్డి, బన్నీ హేమంత, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుచరిత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎర్రగూడూరులో పశువుల గుడిసె దగ్ధం



**పాములపాడురూరల్, నవంబరు30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎర్ర గూడూరు గ్రామానికి చెందిన వెంకట ర్సయ్యకు చెందిన పశువుల గుడిసె దగ్ధం అయింది.గుర్తు తెలియని వ్యక్తులు పశువుల కొట్టానికి నిప్పు అంటించడం తో పశువుల కొట్టంలో ఉన్న 4పశువులు అగ్నిప్రమాదంలో గాయపడగా,ఒక దూడమృతి చెందింది.అగ్నిప్రమాద నష్టాన్ని వేంపెంట పశువైద్యులు భాస్కర్ అంచనా వేశారు.

## పంటలను సందర్శించిన ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త

**పాములపాడురూరల్, నవంబరు30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎర్రగూడూరు, రుద్రవరం గ్రామాల్లో రబి పంటలను ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త రామకృష్ణరావు,ఏవో ఫణీశ్వరరెడ్డి బుధవారం పరిశీలించారు.ఈసందర్భంగా వ్యవసాయాధికారులు మొక్కజొన్నపంటలో కత్తెరపురుగు వల్ల కలుగు నష్టాలను,కత్తెరపురుగు నివారణ చర్యలను రైతులకు వివరించారు.విత్తు సమయంలో లింగాకర్షక బుట్టల ఏర్పాటు,మొక్కజొన్న పంటలో అంతర పంట సాగు అవసరాలను రైతులకు వ్యవసాయాధికారులు వివరించారు.

## కబడ్డీ పోటీలకు విద్యార్థి ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

**పాణ్యం, నవంబర్30, ప్రభాతవార్త ;** స్థానిక నెరవాడ సమీపంలోని శాంతిరామ్ కాలేజీ ఆఫ్ ఫార్మసీ విద్యార్థి ఎ.సూర్యప్రకాష్ సౌత్‌జోన్ కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.సి.మధుసూదన్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జి.మునిశంకర్ మాట్లాడుతూ గతంలో శాంతిరామ్ ఫార్మసీ కళాశాలలో జరిగిన జేఎన్‌టీయూఏ కబడ్డీ జట్టు ఎంపిక పోటీల్లో సుమారుగా 180 మంది విద్యార్థులు వివిధ కళాశాలల నుంచి పాల్గొన్నారు. అందులో శాంతిరామ్ ఫార్మసీ కళాశాలలో రెండో సంవత్సరం చదువుతున్న ఎ.సూర్యప్రకాష్ అత్యంత ప్రతిభ కనబరిచిన జేఎన్‌టీయూఏ జట్టుకు ఎంపిక అవ్వడం జరిగింది. ఎంపికైన జట్టు బెంగళూరు సిటీ యూనివర్సిటీ (బెంగుళూరు)లో డిశంబర్ నుంచి 9వ తేదీలో జరిగే సౌత్‌జోన్ కబడ్డీ పోటీల్లో పాల్గనడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ఎండీ మిద్దె శివరామ్ విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పనులు



**కౌతాళం, నవంబర్30, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన కౌతాళం వైఎస్సార్ నగర్ సర్వేనంబర్ 249బీ/3ఏ ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించిన స్థలంలో సచివాలయం-01, రైతు భరోసా కేంద్రం-01, కొత్త భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, కే.శే. దేశాయ్‌కృష్ణ సహకారంతో ప్రహ్లాద ఆచారి, సర్పంచ్ పాల్ దినకర్ పనులను గతంలో ప్రారంభించడం జరిగింది. ఆ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఉప సర్పంచ్ సక్కరి తిక్కయ్య, వడ్డే రామన్న, అవతారం, సమద్, రామకృష్ణ, బాషా, అధికారులు పాల్గొన్నారు.

## తుమ్మలూరులో పౌరహక్కుల దినోత్సవం

**పాములపాడుటౌన్, నవంబరు30, ప్రభాతవార్త :** మండలపరిధిలోని తుమ్మలూరు గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం బుధవారం జరిగింది.తహసిల్దార్ రత్నరాధిక,మండలాధికారులు భారతరాజ్యాంగలోని సమానత్వం,అంటారానితనం నిర్మూలన గురించి ప్రజలకు తెలియచేశారు.కార్యక్రమంలో ఈవో పిఆర్డీ సుమిత్రమ్మ,ఎస్సీ హస్టల్ వార్డెన్‌అనీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మారెమ్మ దేవర ఉత్సవాలు

:-ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సీతారామిరెడ్డి



**చెట్నహళ్ళి(మంత్రాలయం), నవంబర్ 24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెట్నహళ్ళి గ్రామంలో మారెమ్మ దేవర ఉత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి.ఈ ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి దేవాలయంలో ఉదయం నుండే ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.పూర్ణకుంభాలు,కళశాలతో అమ్మవారికి పూజలు చేశారు.ఈ ఉత్సవాల సందర్భంగా అమ్మవారి దేవాలయాన్ని వివిధ రకాల విద్యుత్ దీపాలు,పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.ఈ ఉత్సవాలలో వైసిపి సీనియర్ నాయకలు వై.సీతారామిరెడ్డి,మండల కన్వీనర్ భీంరెడ్డిలుపాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు.ఈ ఉత్సవాల్లో పాల్గొనేందుకు అధిక సంఖ్యలో భక్తులు బారులు తీరి అమ్మవావారి ఆశీర్వాదం పొందారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆంజనేయులు,ఉప సర్పంచ్ వీరనాగప్ప,ఎంపిటిసి రామాంజినేయులు,మాజీ సర్పంచ్ అల్లింగప్ప,తిక్కస్వామి,నాగేంద్ర,దానియేలు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల హాస్టల్ కొరకు స్థలాన్ని సందర్శించిన తహాశీల్దార్



**ఆలూరు, నవంబరు 30, ప్రభాతవార్త :** పట్టణ కేంద్రంలో అరికెర రోడ్డులో ఉన్న బిసి మేనేజ్‌మెంట్ కళాశాలల బాలికల హాస్టల్‌లో ఇంటర్మీడియట్,డిగ్రీ,ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థినీలు విద్యను అభ్యసిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పాఠశాలల విద్యార్థుల సమీకృత బాలుర వసతి గృహం(సాంఘీక సంక్షేమ హాస్టల్) స్థలంలో గతంలో నిర్మించిన పాత హాస్టల్ భవనం కూలిపోయి స్థలం నిరుపయోగంగా మారిపోయింది. ఆ స్థలాన్ని బాలికల ఉన్నత విద్య అభివృద్ధి ప్రోత్సాహం కొరకు ఆ స్థలాన్ని బిసి మేనేజ్‌మెంట్ కళాశాలల బాలికల హాస్టల్‌కు కేటాయించాలని ఈ నెల 19న ఆలూరుకు వచ్చిన కర్నూలు జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావుకి ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేయడం జరిగింది. ఇందుకు స్పందించిన కలెక్టర్ ఆలూరు ఇంచార్జ్ తహాశీల్దార్ మల్లికార్జున స్థలాన్ని పరిశీలించి వివరాలు తెలియజేయమని చెప్పడంతో బుధవారం సమీకృత బాలుర వసతి గృహం(సాంఘీక సంక్షేమ హాస్టల్) స్థలంలో పాత హాస్టల్ భవనాన్ని సందర్శించడం జరిగింది. వివరాలను జిల్లా కలెక్టర్‌కు పంపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల బాలికల హాస్టల్ వార్డెన్ ఎర్రమ్మ,కళాశాల బాయ్స్ హాస్టల్ వార్డెన్ సంపత్,సమీకృత బాలుర హాస్టల్ వార్డెన్ మహమ్మద్ అలీ,బాలికల ఎస్‌సి హాస్టల్ వార్డెన్ సుజాత,డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైనా,మండల ఉపాధ్యక్షుడు గోవర్ధన్, ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు రవి,మండల నాయకులు నరేంద్ర,మల్లీ, జయచంద్ర,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు : ఎస్ఐ



**దేవనకొండ, నవంబరు 30, ప్రభాతవార్త :** ప్రశాంతమైన గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటివారైనా చర్యలు తప్పవని ఎస్ఐ భూపాలుడు హెచ్చరించారు. బుధవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ గ్రామాల్లో పేకాట,మట్కా,నాటుసారా వంటివి అమ్మితే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని తమకు సమాచారం అందిస్తే వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఘర్షణలకు దూరంగా ఉంటూ గ్రామాల్లోని ప్రజలు అన్నదమ్ముల మాదిరిగా కలిసి ఉండాలని సూచించారు.

## చెత్త పన్నును ఎత్తివేయండి - టిడిపి డిమాండ్

**ఎమ్మిగనూరు. నవంబర్ 30 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు సర్వసాధరణ సమావేశంలో చెత్తపన్నును ఎత్తివేయాలని టిడిపి పార్టీకి చెందిన కౌన్సిలర్లు విజిదయాసాగర్, రాందాస్ గౌడ్‌లు డిమాండ్ చేశారు. బుధువారం మునిసిపల్ కార్యలయంలో కౌన్సిల్ సమావేశాని చైర్మన్ రఘు అధ్యక్షతన నిర్వహించారు. పట్టణంలో చెత్త పన్నుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వాటిని రాష్ట్రంలో ఎక్కడా ప్రత్యేకంగా అములు కాలేదని వాటిపైనా అధికారులు, పాలకులు ప్రత్యేక దృష్టి పెట్టాలని టిడిపి నాయకులు తెలిపారు. ఆదోని , పత్తికొండలో చెత్త పన్నును రూ 45 వసూలు చేస్తున్నారు, గుంతకల్లులో ప్రజలు ఎవరు చెత్త పన్ను కట్టడంలేదు అధికారులు వసూలు చేయడం లేదన్నారు. ఈవిషయంపై మునిసిపల్ కమిషనర్ గంగిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో చెత్తపన్నును ఒకే విధంగా వసూలు చేస్తున్నమన్నారు. అజెండా అంశాలను మునిసిపల్ వైస్‌చైర్మన్ నజీర్‌అహ్మద్ అమోదించగా వాటిని చెర్మన్ అమోదించారు. అనంతరం కౌన్సిల్ సమావేశ భవనంలో వైస్‌చైర్మన్ నజీర్ అహ్మద్ పుట్టినరోజు సందర్బంగా కౌన్సిలర్లు, అధికారులు వేడుకలును జరుపుకొన్నారు.

## ఇళ్ల నిర్మాణాలు త్వరగ చేపట్టాలి



**గోనెగండ్ల నవంబరు 30 ప్రభాతవార్త :** జగనన్న కాలనీలో అబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు త్వరగా చేపట్టాలని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ తెలిపారు.బుధవారం స్థానిక ఎంపీడీవో సమావేశ భవనంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కళ సాకారం చేసేందుకు కృషి చేస్తోందన్నారు.ఇందులో భాగంగా నే అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేసిందన్నారు.జగనన్న కాలనీలో ఇళ్లు నిర్మించుకునే వారికి ప్రభుత్వం సిమెంట్,స్టీలు, ఇసుక అందిస్తుందన్నారు.జగనన్న కాలనీలో అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు.ఇళ్లు నిర్మించుకునే వారికి బిల్లులు కూడా సకాలంలో మంజూరు అవుతున్నాయని తెలిపారు.ఇంత వరకు ఇళ్ల నిర్మాణం చేపట్టాని లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. ఏపీవో బొజ్జయ్య,ఈసీ ఉస్మాన్‌భాష,పంచాయతీ కార్యదర్శులు,ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ప్రమాదంలో మృతిచెందిన జింక



**వెల్దుర్తి, నవంబర్30, ప్రభాతవార్త :** వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలోని అల్లుగుండు పెట్రోల్‌బంక్ సమీపంలోని జాతీయరహదారిపై బుధవారం గుర్తుతెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంలో జింక మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. రోడ్డుదాటుతున్న జింకను వాహనం ఢీకొనడంతో జింక అక్కడికక్కడే మరణించింది.హైవే పోలీస్ సిబ్బంది జింకను రోడ్డు ప్రక్కకు లాగి అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు.వారు వచ్చి పరిశీలించినట్లు తెలిసింది.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయి

- వైసిపి సీనియర్ నాయకులు సీతారామిరెడ్డి



వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న సీతారామిరెడ్డి

**చెట్నహళ్ళి(మంత్రాలయం),నవంబర్ 30,ప్రభాతవార్త:** క్రీడలు మానవునికి మానసిక ఉల్లాసాన్నిస్తాయని వైసిపి సీనియర్ నాయకులు వై.సీతారామిరెడ్డి అన్నారు.బుధవారం మండల పరిధిలోని చెట్నహళ్ళి గ్రామంలో మారెమ్మ దేవర ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని అన్నింటినీ సమానంగా స్వీకరించాలని సూచించారు.అంతకుముందు రిబ్బన్ కట్‌చేసి,కొద్దిసేపు వాలీబాల్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరచారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి,ఏఎస్ఐ ఆనంద్‌రెడ్డి,సర్పంచ్ ఆంజనేయులు,ఉప సర్పంచ్ వీరనాగప్ప,ఎంఎంటిసి రామాంజినేయులు,నాయకులు అల్లింగప్ప,తిక్కస్వామి, వెంకటేష్,మల్లికార్జున,ఆగ్గనైజర్లు శంకర్,నరసింహ, హనుమేష్,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎస్జీఎఫ్ అండర్ 17,14,జూడో ఎంపిక



పోటీలను ప్రారంభిస్తున్న సి.ఇ.ఓ.శ్రీధర్

**నందికొట్కూరు,నవంబర్ 30,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీనవనంది హైస్కూల్ నందు నంద్యాల మరియు కర్నూలు జిల్లాల ఉమ్మడి పాఠశాల క్రీడా సమాఖ్య అండర్ 17 మరియు 14 బాల బాలికల జూడో సెలక్షన్స్ బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సెలక్షన్స్‌కు ముఖ్య అతిథులుగా కర్నూలు జిల్లా జూడో సంఘం సి.ఇ.ఓ.బద్దుల శ్రీధర్, కర్నూలు జిల్లా ఎస్జీఎఫ్ నిర్వాహణ కార్యదర్శి లక్ష్మయ్య, కర్నూలు జిల్లా జూడో సంఘం అధ్యక్ష కార్యదర్శులు సూదిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, బద్దుల శ్రీకాంత్, శాప్ కో-ఆర్డీనేటర్లు శ్రీనాథ్, రవికుమార్ లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు చంద్రమోహన్, సత్యకుమార్, ముస్తాహిద్, గంగాధర్, శ్రీనువాసులు, దొరతి, విష్ణుప్రియ, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్30,ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం బుధువారంనాడు ఉదయం సాక్షిగణపతిస్వామివారికి సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమి రోజులలో ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి.కాగా సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, ఫలుఫలోదాకాలతోనూ,హరిద్రోదకం,శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది.తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన,నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి.కాగా వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది.అదే విధంగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది.కాగా చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం,మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన ఆటో- వ్యక్తి మృతి



**ఓర్వకల్, నవంబర్30, ప్రభాతవార్త ;** ఓర్వకల్ మండలంలోని హుసేనాపురం గ్రామ సమీపంలో ఉన్న బుగ్గ రామేశ్వర స్కూల్ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... నంద్యాల దేవనగర్‌కు చెందిన రవీంద్రకుమార్ పనినిమిత్తం ద్విచక్ర వాహనంపై కర్నూలుకి వెళ్లి తిరిగి నంద్యాలకు వెళ్తుండగా బుగ్గ రామేశ్వర స్కూల్ వద్ద హుసేనాపురం గ్రామానికి చెందిన వాసు అనే వ్యక్తి ఆటో వ్యతిరేక మార్గంలో ప్రయాణిస్తూ ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రవీంద్రకుమార్ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మల్యాల రైతు భరోసా కేంద్రంలో డబ్బు మాయం

**నందికొట్కూరు,నవంబర్ 30,ప్రభాతవార్త :** మండల పరిధిలోని మల్యాల రైతు భరోసా కేంద్రంలో రూ.2 లక్షలు మాయం అయినట్లుగా వి.ఏ.ఏ. యం.శాంతరాజ్ పోలీసులకు ఫిర్యాద చేశారు. గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయానికి సంభంధించిన వివిధ రకాల ఎరువులు అమ్మగా వచ్చిన నగదును రైతు భరోసా కేంద్రంలోని లాకర్‌లో రూ.4.50 లక్షలు ఉండిందని, ఈ నెల 23న నగదును బ్యాంకులో జమ చేసేందుకు లాకర్‌ను తీయగా అందులో రూ.2 లక్షలు మాయం అయ్యాయని, పొరపాటున బ్యాంకులో కట్టానా అని అక్కడ ఖాతాలో చూడగా అక్కడ అంతా సవ్యంగా ఉందని ఆయన తెలిపారు. కాని ఇక్కడ డబ్బులు ఎలా పోయాయో తెలియదని నాకు న్యాయం చేయాలని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో విఏఏ తెలిపారు.

## మంత్రాలయం నుంచి బెంగళూరుకు బస్సు సర్వీసు

**ఆదోనిలీగల్, నవంబర్30, ప్రభాతవార్త ;** రాష్ట్రంలో మదటిసారిగా మంత్రాలయం నుంచి బెంగళూరుకు వెళ్లేందుకు బస్సు సర్వీసును ఎమ్మిగనూరు డిపో నుంచి ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ తెలిపారు. మంత్రాలయం-బెంగళూరు సర్వీస్‌నం. 6541, బెంగళూరు-మంత్రాలయం సర్వీస్ నం.6542 ఏసీ స్లీపర్ (స్టార్ లైనర్) బస్సు సర్వీసులు ఉన్నట్లు చెప్పారు. లోయర్ బెర్త్ రూ.920, అప్పర్ బెర్త్ రూ.870 ఉండగా, ఎమ్మిగనూరు-బెంగళూరుకు లోయర్ బెర్త్ రూ.860, అప్పర్ బెర్త్ రూ.810గా ఉందన్నారు.

### అధికారులు భాధ్యత లేకుండా

## పని చేస్తే ఎలా - చైర్మన్

-రూ.50 లక్షల బకాయిలను వసూలు చేయండి

- ఎన్.టి.ఆర్.జలాశయం ఎవరిది తేల్చండి

**నందికొట్కూరు,నవంబర్ 30,ప్రభాతవార్త:** మున్సిపల్ అధికారులు భాధ్యత లేకుండా పని చేస్తే ఎలా, గత ఆరేళ్ళు క్రితం సంతమార్కెట్, దిన మార్కెట్, ఇతర టెండర్లు దక్కించుకున్న వారు దాదాపు రూ.50లక్షలు బకాయి పెట్టారని వాటిని ఎందుకు వసూలు చేయలేదని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం చైర్మన్ అధ్యక్షతన పురపాలక సంఘ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా చైర్మన్ మాట్లాడుతు సమావేశానికి ఆర్టీసీ, పోలీసులు, వివిధ శాఖల అధికారులు హాజరు కావడంలేదని, ప్రజలు అడిగే వాటికి ఎవరు సమాధానం చెబుతారని, సమావేశం అంటే నిర్లక్ష్యం ఎందుకని, మీరు ఆయాశాఖల అధికారులతో మాట్లాడాలని కమీషనర్ కిషోర్‌కు తెలిపారు. రెవెన్యూ శాఖ, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టణంలో కబ్జాలు జరుగుతున్న పట్టించుకోవడంలేదని, అల్లూరు రోడ్డులో వాగు అంత కబ్జా అవుతున్నదని, ప్రధాన రహాదారిపై కూరగాయల దుకాణం పేరుతో ఆక్రమించిన ఎవరు పట్టించుకోవడంలేదని, దీనిపై పలుఅనుమానాలు వ్యక్తం అవుతునాన్నయని కౌన్సిల్ సభ్యులు ఆరోపించారు. ఎన్.టి.ఆర్.జలాశయం వద్ద జరుగుతున్న కబ్జాల గురించి ప్రతి రోజు పత్రికలలో వస్తున్నాయని, అక్కడ ఉన్నది ఎవరి భూమి అని తేల్చాల్సిన భాధ్యత రెవెన్యూ అధికారులకు లేదా తెలపాలన్నారు. మా వార్డులో ఏమి జరుగుతుందో మాకు



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్

సచివాలయ సిబ్బంది కాని, మున్సిపల్ అధికారులు కాని ప్రోటో కాల్ ప్రకారం తెలుపడం లేదని 5వ వవార్డు కౌన్సిలర్ ఆరోపించారు. పట్టణంలో మున్సిపాల్టి అనుమతి లేకుండానే ఇష్టానుసారంగా బిల్డింగ్‌లు కడుతున్నారని వారిని రూ.10 వవేల నుండి 20 వేలు చేసుకుంటున్నట్లుగా మాకు ఫిర్యాదులు వచ్చాయని చైర్మన్ తెలిపారు. టెండర్ల ద్వారా పనులు దక్కించుకొని నష్టం వస్తుందని వదులు కొన్న వారికి ధరావత్తు తిరిగి ఇచ్చేది లేదని ఆయన తెలిపారు. గతంలో రెవెన్యూ కార్యాలయం ఎదురుగా ఉన్న స్థలం గ్రామ పంచాయితీకి ఇచ్చారని దానిని పార్కుగా మార్చేందుకు ఇచ్చారని ఇప్పుడు మాది అని రెవెన్యూ అధికారులు మాది అంటున్నారని దానిని మున్సిపాల్టికి అప్పగిస్తే మంచి పార్కు చేస్తామని చైర్మన్ రెవెన్యూ అధికారులకు తెలిపారు. అనంతరం సభ్యులు పలుతీర్మానాలకు అమోదం తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రశాంతి, కమీషనర్ కిషోర్, డి.ఇ. నాయబ్‌రసూలు, డిప్యూటి తహాసిల్దార్ పద్మావతి, కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు - ఎమ్మెల్యే ఆర్థర్

**జూపాడుబంగ్లా, నవంబర్ 30, ప్రభాతవార్త :** బడుగు, బలహీన వర్గాల్లో అర్హులందరికీ పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని నందికొట్కూరు ఎమ్మెల్యే తొగూరు ఆర్థర్ అన్నారు.మండల కేంద్రమైన జూపాడుబంగ్లా లోని సచివాలయం-2 లో రెండవ రోజైన బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి ఆయన వెళ్లి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు. సమస్యలు పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం చేయకుండా సహకరించాలన్నారు. సంక్షేమ పథకాలు అందుతున్న వైనంపై ఆరా తీసి వాటి పరిష్కారానికి సత్వరమే చొరువ చూపాలని అధికారులను ఆదేశించారు. వైకాపా ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే ..అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. మూడున్నర యేళ్ల పాలనలో సిఎం ఇచ్చిన మాట ప్రకారం తూచా తప్పకుండా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. ఓట్ల కోసం ఇంటింటికి వచ్చే నాయకులు అప్పట్లో వుండే వారని, ఇపుడు ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించడం కోసం ప్రతి ఇంటికి వస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్థార్ పుల్లయ్యయాదవ్, సిఐ సుధాకర్‌రెడ్డి,ఇన్‌చార్జ్ ఎంపిడిఓ మణిమంజరి, సూపరిన్‌డెంట్ జ్యోతి, సర్పంచ్‌లు



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే తొగూరు ఆర్థర్

మోటు బాలయ్య, ఎంపిటిసీ సభ్యులు మోతే వెంకటమ్మ, కృపాకర్, ఏఓ కృష్ణారెడ్డి, ఏఈలు బషీర్, నాగేంద్ర, శ్రీనాథ్, ఎపిఎం అంబమ్మ, ఏపిఎం గౌరీభాయి, వైకాపా నాయకులు జంగాల పెద్దన్న, కిరణ్‌కుమార్‌రెడ్డి, నక్కా మల్లికార్జున, డాక్టర్ ఎర్రన్న, ఉస్మాన్, కృష్ణారెడ్డి, నాగరాజు, గౌండ గోవర్దన్, విద్యార్థి సంఘం నాయకులు దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### సస్పెండ్ ఉపాధ్యాయులపై

## విద్యాధికారుల విచారణ..

**సజ్జలగుడ్డం(కోసిగి), నవంబరు 30, ప్రభాతవార్త :** కోసిగి మండలంలో పనిచేస్తు సస్పెండ్ అయిన ఇద్దరు ఉపాధ్యాయులపై జిల్లా ఉప విద్యాధికారి సుకుమార్, ఎంఈవోలు నారాయణ, శివరాములు బుధవారం విచారణ చేపట్టారు.. మండల పరిధిలోని సజ్జలగుడ్డం పాఠశాల హెచ్ఎం ప్రసాద్, వందగల్లు ప్రాథమిక పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులుపై అధికారులు విచారణ చేసారు.. ఈ మేరకు సజ్జలగుడ్డం పాఠశాలలో పలువురు ఉపాధ్యాయులను, పరిసరాల గ్రామ పెద్దలను అడిగి తెలుసుకున్నారు.. పాఠశాల హెచ్ఎం ప్రసాద్ తన విధులను ఎలా నిర్వర్తిస్తున్నడోనని అడిగి తెలుసుకున్నారు.. ముఖ్యంగా నాడు-నేడు మొదటి విడత కింద ఈ పాఠశాలకు నిధులు మంజూరు కాగా నాడు-నేడు పనులను చేపట్టకుండా కాలయాపన చేసాడనే అభియోగంపై ఈ పాఠశాల హెచ్ఎం ప్రసాదును అప్పటి డీఈవో సస్పెండ్ చేసారు.. కాగా ఈ సస్పెండ్‌కు సంబందించి విద్యాధికారులు విచారణ చేపట్టారు.. అలాగే వందగల్లు పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు విధులను సక్రమగా నిర్వర్తించడంలో అలసత్వం ప్రదర్శివంచాడని, అంతేకాక ఇంచార్జీ ఎంఈవో పట్ల దురుసుగా ప్రవర్తించాడనే అభియోగంపై ఈయనను కూడా సస్పెండ్ చేయడం జరిగింది. ఈ విషయాలపై సమగ్ర విచారణ చేపట్టి విచారణలో సేకరించిన సమగ్ర సమాచారాన్ని నివేదికగా తయారు చేసి జిల్లా అధికారులకు నివేధిస్తామన్నారు..ఈ కార్యక్రమంలో ఉప విద్యాధికారి కార్యాలయ సిబ్బంది చంద్రశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు పులుసు రామకృష్ణ, సజ్జలగుడ్డం గ్రామ పెద్దలు జేకే మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు..



పాఠశాలలో విచారణ చేపట్టిన విద్యాధికారులు.

**దేవరబెట్ట పాఠశాల టీచర్ డిప్యూటేషన్‌పై విచారణ:**-మండల పరిధిలోని దేవరబెట్ట ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న టీచర్ డిప్యూటేషన్‌పై డిప్యూటి డీఈవో సుకుమార్ విచారణ చేపట్టారు.. పాఠశాలలో ఉంటున్నర ఇద్దరు టీచర్లలో ఒకరిని కర్నూలు ఎస్ఎస్ఏకు డిప్యూటేషన్‌పై రిలీవ్ చేయడంపై విచారణ చేసారు.. ముందురోజు సెలవుపై వెళ్లిన ఉపాధ్యాయురాలు తప్పనిసరిగా పాఠశాలకు వచ్చి రిలీవ్ కావాల్సి ఉండగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకే టీచర్‌ను డిప్యూటేషన్‌పై రిలీవ్ చేయడం జరిగిందని ఎంఈవో నారాయణ తెలిపారు..కాగా ఈ పాఠశాలకు మరొక టీచర్‌ను నియమిస్తామని, పక్క పాఠశాలల్లో ఉండే ఎదో ఒక పాఠశాల నుండి దేవరబెట్ట పాఠశా లకు పంపిస్తామని తెలిపారు.. అయితే సజ్జలగుడ్డం పాఠశాల నుండి మాత్రం పంపరాదని ఇక్కడ ఉపాధ్యాయులు విద్యార్థుల నిష్పత్తికి సమానంగా ఉన్నారని పాఠశాల సిబ్బ ంది ఎంఈవో దృష్టికి తీసుకువచ్చారు.. పరిశీలించి ఎవరినైనా పంపుతామని పేర్కొన్నారు..

### అక్రమంగా చొరబడి పొలంలో

## ఇసుకకై త్రవ్వకాలు

- ఇసుకాసురులపై చర్యలు తీసుకోవాలంటున్న రైతులు



పొలంలో త్రవ్విన ఇసుకను డంప్ చేసిన దృశ్యాన్ని చూపుతున్న రైతులు టి.ఇ.బలరాంగౌడ్,గోపాల్‌గౌడ్

**వెల్దుర్తి,నవంబర్30,ప్రభాతవార్త :** స్థానిక గురుకుల బాలికల పాఠశాల సమీపంలోని తమకు చెందిన సర్వే నెంబర్ 486-1లో గల పట్టా పొలంలోకి అక్రమంగా చొరబడి ఇసుకను త్రవ్వి ట్రాక్టర్లలో తరలించిన ఇసుకాసురులపై చర్యలు తీసుకోవాలని వెల్దుర్తి పట్టణానికి చెందిన రైతులు మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, చిన్నగోపాల్‌గౌడ్‌లు బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పొలంలోకి వచ్చిన ఇసుకాసురులు ఇష్టానుసారంగా త్రవ్వి పొలంలో పెద్ద పెద్ద గుంతలు పడేలా చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.త్రవ్విన ఇసుకను రామళ్లకోట రోడ్డులోని ఓ పాత వెంచర్‌లో డంప్ చేసినట్లు వారు పేర్కొన్నారు.ఆ డంప్‌ను గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి ఆ డంప్‌ను పరిశీలించారన్నారు.ఇందుకు సంబంధించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు రైతులు తెలిపారు.అదేవిధంగా రెవెన్యూ అధికారులకు సైతం ఫిర్యాదు చేయనున్నట్లు వారు అన్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట తెదేపా నాయకులు రామచంద్రనాయుడు,యం.బజారు,మండల తెలుగుయువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ గర్జనను విజయవంతం చెయ్యండి



**క్రిష్ణగిరి,నవంబర్30,ప్రభాతవార్త :** రాయలసీమ గర్జన సభను విజయవంతం చెయ్యాలని వైసీపీ పార్టి ప్రధాన కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి,మండల యం.పి.పికంగాటి వెంకటరామిరెడ్డి,జెడ్.పి.టి.సి కె.యి సుభాషిణి తెలిపారు.బుధవారం మండల కేంద్రమైన స్థానిక సోసైటి కార్యలయం ఆవరంలో వారు మాట్లాడుతూ డిసెంబర్5వ తేదిన రాయలసీమ జె.ఏ.సి అధ్వర్యంలో కర్నూలు లో యస్.టి.బి.సి కాలేజి ఆవరణంలో జరిగే సభను విజయవంతం చెయ్యాలన్నారు. మన ప్రాంతం హక్కుల కోసం ఆత్మగౌరవం కోసం అభివృద్ధి కోసం అన్ని పార్టీల ప్రతినిధులు ,ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి తమ ప్రాంత ఆకాంక్షలను ఎలుగెత్తి చాటాలని వారు పిలుపు నిచ్చారు.అమరావతి రాజదాని ఒకటే ఉంటే గత అనుభవాల దృష్ట్యా ప్రాంతీయ అసమానతలు వచ్చి హైదరాబాద్ మాదిరిగా రాజధాని కోల్పోయే పరిస్థితి వస్తుందన్నారు.గతంలో కర్నూలు రాజధానిని త్యాగం చేసి ఎంతో నష్టపోయామన్నారు.నేడు న్యాయరాజధానిని ఎట్టి పరిస్థితుల్లో కోల్పోకుండా అందరు సంఘటితంగా పోరాడి సాధించుకుందామన్నారు.ఈ సభను విజయవంతం చేసి వికేంద్రికరణకు అడ్డు పడుచున్నావారి బుద్ధి వచ్చేలా చేద్దామన్నారు.గత కొద్ది రోజుల క్రితం కోయిలకొండ గ్రామంలో టి.డి.పి నాయకులు చెట్లను వైసీపీ పార్టి వారు నరికించారని ఆరోపణలు చేశారు.కుటుంబ గొడవల్లో వారు వారే చెట్లను నరుకుంటే వైసీపీ పార్టికి ఏమి సంబంధం అన్నారు.వాస్తవాలు తెలుసుకొని మాట్లాడలన్నారు ఈ కార్యక్రమంలో సోసైటి ప్రసిడెంట్ కంభాలపాడు బ్రహ్మానందరెడ్డి,పత్తికొండ మార్కెట్ యార్డు చైర్మన్ కటారుకొండ మాధవరావు,రామకృష్ణాపురం రంగనాయకులు,మంచు ఎర్రగుడి భీమిరెడ్డి,అమకతాడు బాలు,గుడెంపాడు శ్రీనాథరెడ్డి,సుధాకర్‌రెడ్డి,కంభాలపాడు క్రిష్ణమూర్తి,మద్ది,పెనుమాడ బార ఈశ్వరయ్య,ఎరుకలచెర్వు పరశురాముడు,ఆగవేలి చిన్నమద్ది,తెలుగు వెంకటేశు, కోయిలకొండ క్రిష్ణయ్య,ఆలంకొండ ధనంజేయ,క్రిష్ణగిరి జయరామిరెడ్డి,తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

### పనులు గుర్తించి అర్హులైన

## ప్రతి కూలీకి పని కల్పించాలి

- ఎంపిడివో శివరామయ్య - జాతీయ ఉపాధిహామీ ద్వారా పలు అభివృద్ధి పనులు



మాట్లాడుతున్న ఎంపిడివో శివరామయ్య

**బనగానపల్లె, నవంబర్30, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ఎన్ఆర్ఈజీఎస్‌కు సంబంధించిన పనులను గుర్తించి అర్హులైన వారందరికి పని కల్పించాలని ఎంపిడివో శివరామయ్య పేర్కొన్నారు.ముఖ్యంగా హౌసింగ్ స్కీమ్‌కు సంబంధించి లబ్దిదారులకు రూ.30వేలు చెల్లించే విధానం గురించి ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందికి పలు సూచనలు ఎంపిడివో శివరామయ్య ఇచ్చారు.ఈ సందర్భంగా ఎంపిడివో శివరామయ్య మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపట్టడం జరిగిందని అందుచేత ఎన్ఆర్ఈజీఎస్‌లో పనిచేసే సిబ్బంది క్రమశిక్షణగా,బాధ్యతగా పనిచేయాలని ఆయన చెప్పారు.ముఖ్యంగా వలసలను నివారించి కూలీలకు పనులు కల్పించాలని ఎంపిడివో ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.సమయపాలన,విధుల పట్ల అంకితభావం కలిగి ఉండాలని ఎంపిడివో చెప్పారు.జిల్లాలోని మొదటిస్థానంలో హౌసింగ్ పథకానికి సంబంధించిన పనులలో బనగానపల్లె ముందు ఉండడానికి ప్రధాన కారణం మండలంలో ఉన్న సిబ్బంది సమిష్టిగా పనిచేయడమేనని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.పింఛన్ల పంపిణీ విషయంలో జిల్లాలో బనగానపల్లె మండలం ప్రతినెల ఇప్పటి వరకు ముందున్న విషయం విదితమే.మొదటి నుండి కూడా విధుల పట్ల ఎంతో క్రమశిక్షణగా,బాధ్యతగా పనిచేస్తూ తన తోపాటు తన సిబ్బందిని కూడా బాధ్యతగా పని చేయించడం ఎంపిడివో శివరామయ్యతోనే సాధ్యమని మండల ప్రజలు చెబుతున్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో హరికృష్ణ,ఈసీ హరికిశోర్,టెక్నికల్ అసిస్టెంట్లు ఒంటెద్దు గోపాల్‌రెడ్డి,షబ్బీర్,శ్వేతారెడ్డి, చాంద్‌బాషా,ఫీల్డ్ అసిస్టెంట్లు నాగేశ్వరరావు,బాలిరెడ్డి,వెంకటాపురం తులసీశ్వర్,సుధాకర్‌రెడ్డి, బాల ఓబులేసు,మోహన్‌రెడ్డి,నందవరం వరలక్ష్మి,వెంకటరామిరెడ్డి,చెరువుపల్లె బాషా, చెన్నయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయిలో విజయకేతనం ఎగరవేసిన బనగానపల్లె వాలీబాల్ జట్టు



బనగానపల్లెరూరల్,నవంబర్30,ప్రభాతవార్త: జగనన్న క్రీడ సంబరాలు ఏపీ సీఎం ప్రైజ్‌మనీ టోర్నమెంట్ 2022లో భాగంగా నంద్యాల పట్టణంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌లో బనగానపల్లె నియోజకవర్గ వాలీబాల్ జట్టు విజయకేతనం ఎగురవేసి జిల్లాస్థాయి విన్నర్స్‌గా నిలిచి ట్రోఫీని సాధించారు.ఇక్కడ గెలుపొందిన జట్టు పుట్టపర్తిలో జరగబోయే జోనల్‌స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌కు అర్హత సాధించింది.అనంతరం వీరికి శిక్షకునిగా వ్యవహరించిన సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఈ జట్టుకు సంబంధించిన సహాయ సహకారాలతోపాటు క్రీడా దుస్తులను అందించడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి,వైసీపీ యువనాయకులు కాటసాని ఓబుళరెడ్డిలకు తమ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాష్ట్రంలో విద్యకు పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి



విద్యాదీవెన చెక్కును అందిస్తున్న సీతారామిరెడ్డి

**మంత్రాలయం,నవంబర్ 30,ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యకు ముఖ్యమంత్రి పెద్దపీట వేశారని వైసిపి సీనియర్ నాయకులు వై.సీతారామిరెడ్డి అన్నారు.బుధవారం స్థానిక రాఘవేంద్ర డిగ్రీ కాలేజీలో ప్రభుత్వం మంజూరు చేసిన జగనన్న విద్యాదీవెన చెక్కును విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.కోట్ల ఖర్చుచేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అని తెలిపారు.అదేవిధంగా జగనన్న వసతి దీవెన పథకం నిరుపేద విద్యార్థులకు వరంగా మారిందని పేర్కొన్నారు.అనంతరం కాలేజి ప్రిన్సిపల్ సుబ్బరాయుడు సీతారామిరెడ్డికి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.7226 మంది విద్యార్థులు ఉండగా 6309 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి రూ.1,87,09,380 బటన్ నొక్కి జమ చేయడం జరిగిందని వెల్లడించారు.సీతారామిరెడ్డి చేతుల మీదుగా ఈ చెక్కును విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి,సర్పంచ్ భీమయ్య,మల్లికార్జున,ఉప సర్పంచ్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులపై కక్షసాధింపు చర్యలు హేయమైనవి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి

**కర్నూలు న్యూసిటి, నవంబరు 30, ప్రభాతవార్త:** విద్యార్థులను మేటి పౌరులుగా తీర్చిదిద్దే ప్రభుత్వ ఉపాధ్యాయులను మద్యం షాపు ముందు కాపలా పెట్టించారు. హక్కుల కోసం పోరాడితే లాఠీచార్జి చే యించారు. వైసీపీ సోషల్ మీడియాలో గురువులను బూతులు తిట్టించారు.జగన్‌రెడ్డి టీచర్లు అంటే ఎందుకంత భయం, ఎన్నికల్లో ఉపాధ్యాయుల పాత్ర అనిర్వచనీయం. ప్రతిపక్ష నేతగా ఇచ్చిన హామిలు నేరవేర్చమని, హక్కులు కాపాడమని పోరాడిన టీచర్లపై కక్షసాధింపుకు దిగారని తెలిపారు. పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి విమర్శించారు. అడుగడుగునా గురువులను అవమానించడం ఏ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకోవడం దుర్మార్గమని అన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోను టీచర్లు పాఠశాల వదలి వెళ్లకూడదని ఆదేశాలు జారీచేయడం జగన్‌రెడ్డి పిరికితనానికి నిదర్శనం. ఉపాధ్యాయులు బోధనలోనే ఎక్కువ సమయం గడపాలని ప్రభుత్వం కోరుకుంటుంటే మరి ముఖహాజరు, విద్యార్థుల హాజరు, బాత్‌రూంల ఫోటోలు, మధ్యాహ్నం భోజన ఫోటోలు, నాడునేడు పనుల పర్యవేక్షణ, గుడ్లు,చిక్కి, ఫోటోలు, మీసభలకు పిల్లలను తరలించడం భారం ఎందుకు మోపారో సమాధానం చెప్పాలన్నారు. ప్రభుత్వం దృష్టిలో ఇవి కూడ బోధన కిందకు వస్తాయా అని విమర్శించారు.

## రేపటి నుండి ఇదేమి ఖర్మ ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న కెఈ శ్యామ్‌కుమార్

**పత్తికొండ,నవంబరు 30,ప్రభాతవార్త :** రేపటి నుండి ఇదేమి ఖర్మ కార్యక్రమం ప్రారంభం కానున్నదని పత్తికొండ నియోజ కవర్గ ఇంచార్జ్ కెఈ శ్యామ్‌కుమార్ తెలిపారు. బుధవారం స్థా నిక తెదేపా కార్యాలయం నందు బూత్ కన్వీనర్,యూనిట్ మరియు క్లస్టర్ ఇంచార్జ్‌ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కెఈ శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ అందరికి కా ర్యాక్రమానికి సంబంధించి దిశా నిర్దేశం ఇవ్వడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర కమిటీ నాయకులు,పార్లమెంట్,అసెంబ్లీ కమిటీ నాయకులు,ఇతర ముఖ్యనాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు,మహిళా నాయకులు పాల్గొన్నారు.

## వైసీపి పాలనా ఇదేమి ఖర్మ..బివి

నేటినుండి గ్రామాల పర్యటనలు- బివి



**ఎమ్మిగనూరు. నవంబర్ 30 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు వైసీపి పాలనతో ఇదేమి ఖర్మ వచ్చిందంటు నినాదముతో ప్రజలోకి రావాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డి అన్నారు. బుదువారం స్థానిక స్వగృహాం నందు క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు, అన్నిమండలల్ల, పట్టణ కమిటి సభ్యులతో రాబిన్‌శర్మ టీమ్ సభ్యులతో విస్తృత స్థాయి సమావేశాని నిర్వహించారు. ఈసందర్భంగా బివి జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఇటివల జాతీయ టీడిపి అధ్యక్షలు మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు పర్యటన విజయవంతం చేసినందుకు ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు, తెలుగు రైతులు, నందమూరి వీరాభిమానులు, టిఎన్ఎస్ఫ్ సభ్యులుకు, ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా నేటినుండి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే పేరుతో అధికార వైసీపి పాలన గురించి ప్రతి ఒక్కరికి తెలియజేసే కార్యచరణ గురించి టిడిపి నాయకలు, కార్యకర్తలతో చర్చించి గ్రామాల్లలో పర్యటన షెడ్యూల్‌ను రూపోదించుకోన్నారు. ఈకార్యక్రమంలో మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## జగనన్న విద్యాదీవెన విద్యార్థులకు వరం



**పత్తికొండ,నవంబరు 30,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న విద్యాదీవెన కార్యక్రమం విద్యార్థులకు ఓ వరంలాంటిదని ఎంపిపి నారాయణదాసు, ఎంపిడిఓ పార్థసారథిలు అన్నారు. బుధవారం జగనన్న విద్యాదీవెన కార్యక్రమం స్థానిక డిగ్రీ కళాశాలలో సహాయ సాంఘీక సంక్షేమ అధికారి బాబు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గ పరిధిలో జగనన్న విద్యాదీవెన కింద రూ.3.23కోట్ల నిధులు విద్యార్థుల తల్లుల ఖాతాలోకి జమచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మస్తాన్‌వలి,వైస్ ప్రిన్సిపల్ సుబ్బయ్య,వైస్ ఎంపిపి బలరాముడు,హస్టల్ అధికారులు,విద్యార్థులు పాల్గొన్నారు.